SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

రాజా స్నో
అందమైన తేజస్సు నిచ్చును

ఆంధ్రపత్రిక

కె.వి.కోర్ గారి ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. No H. 504 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 106

విజయవాడ, శుక్రవారం 15-7-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

భారత, రష్యాల స్నేహసహకారాలు ప్రపంచశాంతికి దోహదకరం

క్రెమ్లిన్ మైత్రి సభలో కోసిగిన్ ఇందిరాగాంధీల ఉద్ఘాటన

భారత్‌కు 100 కోట్ల డాలర్లు

నాలుగవ ప్రణాళికకు రష్యా సహాయం

మాస్కో, జూలై 14: నాలుగవ ప్రణాళిక అమలుకై భారతదేశానికి సోవియట్ యూనియన్ 100 కోట్ల డాలర్ల మేరకు సహాయంచేయగలదని తెలియవచ్చింది.

బొకారో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకయ్యే ఖర్చు, గతంలో లభించజేసిన సాధారణ, వాణిజ్య వరపతులలో వినియోగం కాకుండా మిగిలిన మొత్తాలు ఇందులో జేరుతాయి.

భారత్‌కు ఆర్థిక, సాంకేతిక సహాయంపై రష్యా ప్రధాని హామీ

మాస్కో, జూలై 14:

భారత రష్యాల మధ్య నెలకొనివున్న ప్రగాఢ మైత్రీపట్ల ఉభయ దేశాల ప్రధాన మంత్రులు నేడు తమ విశ్వాసాన్ని ఉద్ఘాటిస్తూ ప్రపంచశాంతి సుస్థిరతకు యీ మైత్రి చాలా దోహదకారి అని ప్రకటించారు

క్రెమ్లిన్ భవనంలో జరిగిన బ్రహ్మాండమైన మైత్రి సభలో ప్రసంగిస్తూ, శ్రీ అలెక్సీ కోసిగిన్ శ్రీమతి ఇందిరాగాంధి తిరుపురూ "తమదేశాలమధ్య సహకారం ప్రపంచంలోని ఎక్కువభాగంలో శాంతిసుస్థిరతలకు కీలకమైన అంశమై వున్నది" అని పేర్కొన్నారు.

భారత, రష్యాల ప్రధానమంత్రు తిరుపురూ వియత్నాం విషయం ప్రస్తావించి, అక్కడి పరిస్థితులు యింకా దిగజారిపోయినట్లయితే ప్రపంచశాంతికే ముప్పు కలుగుతుందికనుక అట్టి వివత్తు నరికట్టాల్సిన అవశ్యకతగలదని ఉద్ఘాటించారు.

సోవియట్ పార్లమెంటు సమావేశాలు జరిగే యీ చరిత్రాత్మకమైన క్రెమ్లిన్ భవనంలో, వింటెర్తు లెనిన్ విగ్రహానికూ లుటూ భారత్ సోవియట్ యూనియన్‌ల జాతీయ పతాకాలు కట్టారు.

మొదటివరుసలో శ్రీయుతులు లియొనిడ్ బ్రెజ్నేవ్, అలెక్సీ కోసిగిన్, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు స్వరణ్‌సింగ్, టి. యస్. కాల్, యల్. కే. జా, మాస్కో మేయర్ శ్రీ ప్రామిస్లోవ్‌లు ఆసీనులుఅయి వున్నారు.

తెల్ల అకువచ్చని చీర ధరించి, సోవియట్ వాయకులతో సమావేశానికివచ్చిన భారత ప్రధానికి క్రెమ్లిన్‌వాలు లేచినిలుచుబడి స్వాగతం చెప్పింది.

శ్రీ కోసిగిన్ తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు : "ప్రపంచంలోని ఎక్కువ భాగానికి శాంతి, సుస్థిరత చేకూర్చడంలో భారత, రష్యాల మైత్రి ప్రధానాంశమై వుంటున్నది. మన రెండు దేశాల మధ్య యేర్పడి వున్న యీ స్నేహం కేవలం గత రెండు, మూడ్రాబ్దాలుగా వెలకొనివున్న అంతర్జాతీయ సత్సంబంధాలకు మాత్రమే పరిమితమై వున్నదికాదు. ఇది చరిత్రాత్మకమైనది. ప్రత్యేకమైనది. ఈ మైత్రిభావమే చిరకాలం వెలకొనివుండాలి అని మనమంతా వున్నాము. ఈ రెండు దేశాల మైత్రి ఉభయ తారకంగా, ప్రగతిదాయకంగా, మన ప్రజల, ప్రపంచప్రజల సుఖశాంతులకు ప్రయోజనకారిగా వుండాలి."

పాశ్చాత్యదేశాలు అభివృద్ధి పొందుతున్న దేశాలపై ఒత్తిడి తెస్తున్నాయని శ్రీ కోసిగిన్ పేర్కొంటూ, పాశ్చాత్యదేశాలు రాజకీయమైన ఒత్తిడిద్వారా తరచుగా సైనికజోక్యం చేసుకుని

(మిగతా 4 వ పేజీలో)



అమెరికా ఆహార దిగుమతులకు ఇకపై డాలర్లలోనే చెల్లింపు

కోసిగిన్‌తో ఇందిర మూడవవరుస చర్చలు

మాస్కో, జూలై 14 : భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్‌తో ఈ ఉదయం మళ్లీ సమాలోచనలు జరిపారు. మంగళవారంనుంచి వారు ఉభయులు సమావేశం కావటం ఇది మూడవసారి.

శ్రీ కోసిగిన్‌వెంట విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ నికొలాయ్ పాట్‌లిచేవ్, విదేశీ ఆర్థిక సంబంధాల సంఘం అధ్యక్షుడు శ్రీ సెమ్‌యాన్ స్కాచ్‌కోవ్ ఉన్నారు.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో, భారత విదేశీవ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కూడాసమావేశానికి హాజరయ్యారు.

కాంగ్రెసు ఆమోదించనున్న కొత్తశాసనం ఫలితం: ఆర్విల్ ఫ్రీమన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 14 :

ప్రస్తుతం అమెరికన్ కాంగ్రెస్ పరిశీలనలోవున్న "స్వేచ్ఛ కోసం ఆహారం" బిల్లు, శాసనం కాగానే, భారత దేశం అమెరికానుంచి దిగుమతి చేసుకొనే ఆహారధాన్యాలకు డాలర్లలో చెల్లించవలసివుంటుందని అమెరికా వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఆర్విల్ ఫ్రీమన్ నేడిక్కడ ప్రకటించారు

భారత దేశంలో మూడు లోజులపాటు పర్యటించడానికి శ్రీ ఫ్రీమన్ నేడు కాబూల్ నుంచి ఇక్కడకు వచ్చారు.

శ్రీ ఫ్రీమన్ విలేకరులతో మాట్లాడుతూ 'స్వేచ్ఛ కోసం ఆహారం' కార్యక్రమం రీత్యా తమ ఆహార ధాన్యాల ఎగుమతి కార్యక్రమంలో మార్పు వస్తుందని, అ. శే ఎగుమతుల కోసం చెల్లించ వలసిన మొత్తాన్ని సహాయం పొందిన దేశపు కరెన్సీలో చెల్లించడం లేదా పరతు మీద అభివృద్ధి బుణాల కాతాతో పోలిస పద్ధతికి మార్పు జరగవచ్చునని తెలియ జేశారు.

దీని ప్రభావం అమెరికా యిచ్చే అభివృద్ధి బుణం నుంచి భారత దేశం ఈ మొత్తాన్ని డాలర్లలో చెల్లించవలసి ఉంటుంది.

చెల్లింపును షరతులు మాత్రం 'చాలా ఉదారంగా' ఉంటాయన్నారు. చెల్లింపులో కొంత ప్రాథమికమైన భాగం అంతరం చాలాతక్కువశాతం వడ్డీలో 40సంవత్సరాలలో సమ్మె చెల్లించడానికి తాము సిద్ధం కల్పించ గలమని చెప్పారు.

ఇదివరకు ఇచ్చిన ద్రవ్యం ఆయ వ్యయాలలో గల వ్యత్యాసం విషయంలో అత్యంత కీలక సమస్యలను ఎదుర్కొంటున్న భారత్ వంటి దేశాలకు ఏమైనా మినహాయింపు ఉన్నదా అని ఒక విలేకరి అడుగగా ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదని శ్రీ ఫ్రీమన్ స్పష్టం చేశారు.

ప్రారంభపు చెల్లింపు గడువుమాత్రం పది సంవత్సరాల వరకు వాయిదా వేసే అవకాశం ఉండవచ్చునని ఆయన చెప్పారు.

స్వేచ్ఛ కోసం ఆహారం పథకం బిల్లును కాంగ్రెస్ ఆమోదించి దానిపై అధ్యక్షుడి సంతకం జరిగిన వెంటనే కొత్త పద్ధతి అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు.

సహాయం పొందిన దేశాల కరెన్సీలోనే ఆహార ధాన్యాలను విక్రయించడం వల్ల అటు సహాయం పొందిన దేశానికి, ఇటు అమెరికా కాకు కూడా అనేకమైన సమస్యలు ఉత్పన్న అవుతున్నాయని ఆయన అన్నారు.

ఏతే సమీపంగా లుక్కడు వచ్చిన శ్రీ ఫ్రీమన్ ఢిల్లీలో రెండు లోజులు, బొంబాయిలో ఒక లోజు గడపుతారు.

భారత ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యంతోను, ఆహార వ్యవసాయ శాఖ అధికారులతోను తాను ఒరిపే సమావేశంలో ఆహార సమస్యను పరిష్కరించడానికి భారతదేశం చేస్తున్న కృషిలో అమెరికా చేయు కలిపే విషయాన్ని గురించి చర్చించ గలమని అన్నారు.

శ్రీ ఫ్రీమన్‌కు పాలం విమానాశ్రయంలో శ్రీ పి. సుబ్రహ్మణ్యం సహాయ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ ప్రభృతులు స్వాగతమిచ్చారు.

భారతదేశపు వ్యవసాయోత్పత్తి కృషిని గురించి, అమెరికా వ్యవసాయ రంగం గురించి ఏమైనా మినహాయింపు ఉన్నదా అని ఒక విలేకరి అడుగగా ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదని శ్రీ ఫ్రీమన్ స్పష్టం చేశారు.

శ్రీ ఫ్రీమన్ రేపు సాయంకాలం పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తారు. తమ చర్చలు ముగించిన తర్వాత తాను నిర్దిష్టంగా ఏమైనా చెప్పగలమని ఆయన అన్నారు.

మంత్రివర్గంలో మార్పుల నివారణకు యత్నం

కామరాజ్ జోక్యానికై సంజీవరెడ్డి వర్గంవారి అభ్యర్థన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 14 :

ఎన్నికలు త్వరలో రానున్నవని, ఎన్నికల ముందు మంత్రుల శాఖలు ముఖ్యమంత్రి మారుస్తారని వార్తలు వస్తున్నవనీ, ఈయత్నాన్ని వారింపవలసినదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె కామరాజ్ నాడారుకు మంత్రివర్గంలోని సంజీవరెడ్డి వర్గానికి చెందిన వారు ఒక లేఖను వ్రాసినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియ వస్తున్నది

రాష్ట్ర శాసన సభలోను, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘములోను, బయట కూడా, మంత్రుల శాఖలలో మార్పులు వస్తే, పరిణామాలు తీవ్రంగా వుంటాయని కూడా వారు తమ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

రెవిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఒకటి రెండు లోజులలో ఢిల్లీ వెళ్ళవచ్చునని కూడా అభిజ్ఞవర్గాలవారు అనుకొంటున్నారు.

శాసన మండలి సమావేశం ఎల్లుండివరకు కూడా జరుగుతుంది. ఈ సమావేశం ముగిసిన వెంటనే ముఖ్య మంత్రి మంత్రుల శాఖలలో మార్పు చేర్పులు చేయగలరని కూడా వారు తెలుపుతున్నారు.

జనరల్ మూసా ఇరాన్‌లో పాక్ రాయబారిగా నియామకం

న్యూఢిల్లీ, జూలై 14 : పాకిస్తాన్ సైన్యదళాల ప్రధానాధికారి జనరల్ మహ్మద్ మూసాను ఇరాన్‌లో పాకిస్తాన్ రాయబారిగా నియమించినట్లు పాక్ రేడియో వెల్లడించింది.

పాకిస్తాన్ సైనిక దళాల ప్రధానాధికారిగా జనరల్ యహ్యాఖాన్ నియామకం విషయమై కొలది లోజులక్రితమే ఒక ప్రకటన వెలువడింది.

పాకిస్తానీలచే భారతీయ ముస్లిం గృహంపై దాడి

ఒకరి మృతి: ఇదరి ప్రమాదస్థితి

కలకత్తా, జూలై 14 : తూర్పుపాకిస్తాన్ పరిధిలో ఒక భారతీయగ్రామంపై యిరవైమంది సాయుధ పాకిస్తానీలు దాడి చేసి ఒక ముస్లిం యింట్లో దర్జన్యం, దోపిడీలు చేసిన ఫలితంగా ఒక వ్యక్తి దుర్మరణం పాలైనాడు. మరి యిద్దరికి తీవ్రంగా గాయాలైనాయి.

ఈ పాకిస్తానీల దర్జన్యానికి గురిఅయిన భారతీయ ముస్లిం గృహం జాల్‌పాయిగురి జిల్లాలోని బితార్‌బారీ అనేగ్రామంలో వున్నది. ఈ సంఘటన నిన్న జరిగింది.

ఇంట్లోనివారిని ఆయుధాలతో కొట్టిన తర్వాత యీ పాకిస్తానీలు చాలా పశువులను ఎత్తుకుని పాకిస్తాన్‌లోనికి పారిపోయారు.

స్థితిని గురించి కూడా తాము శ్రీ సుబ్రహ్మణ్యంతో సంభాషించ గలమని శ్రీ ఫ్రీమన్ అన్నారు.

భారతదేశపు వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రభృతులతో చాలా సేపు చర్చించ గలమని ఆశిస్తున్నామన్నారు. సమర్థుడయిన ఆహార, వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ సుబ్రహ్మణ్యం) నాయకత్వాన భారత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా అమలు జరుపుతోందన్నారు.

శ్రీ ఫ్రీమన్ రేపు సాయంకాలం పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తారు. తమ చర్చలు ముగించిన తర్వాత తాను నిర్దిష్టంగా ఏమైనా చెప్పగలమని ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గింపువల్ల కలిగిన సమస్యలు

తూర్పు ఐరోపా రాజ్యాలతో ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 14 : రూపాయిమారకం విలువ తగ్గింపువల్ల ఉత్పన్నమైన సమస్యగూర్చి, యుగోస్లావియా, పోలెండ్, హంగరీ దేశాలకువెంచిన ఉన్నతాధికార వాణిజ్యప్రతినిధి వరాలతో భారతప్రభుత్వం జరుపుతున్న చర్చలు నేడు సంతృప్తికరమైన విధంగా అంతమైనట్లు తెలుస్తోంది.

ఈ ప్రతినిధివర్గాలతో భారత వాణిజ్య శాఖ సీనియర్ అధికారులు గత కొన్నిలోజులుగా మంతనాలు జరుపుతున్నారు.

ఒప్పందాలపై రేపు సంతకాలు జరుగుతాయి. ప్రకటన వెలువడుతుంది.

కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా ఈ వారం ప్రారంభంలో సోవియట్ యూనియన్‌తో మాస్కోలో ఒక ఒప్పందం చేసుకుని వచ్చిన సంగతి పాటకులకు తెలిసిందే.

—:o:—

సిరియాలోని లక్ష్యాలపై ఇజ్రేలీ విమానాలదాడి

జోర్డాన్‌నదిని మళ్లించేందుకు వినియోగపడుతున్న సాధనసంపత్తి విధ్వంసం

టెల్ అవీవ్, జూలై 14 :

ఇజ్రేలీ సైనిక విమానాలు ఈ వేళ సిరియాలోని లక్ష్యాలపై దాడి ప్రారంభించాయనీ, ప్రధానంగా అవి జోర్డాన్‌నదిని మళ్లించేందుకు వినియోగపడుతున్న ఇంజనీరింగ్ సాధన సంపత్తిని దెబ్బతీస్తున్నాయనీ ఇజ్రేలీ సైనిక ప్రతినిధి ఒకరు ఇక్కడి ప్రకటించారు.

ఇజ్రేలీ విమానాలతో పోరాడేందుకు పాలుగు సిరియన్ విమానాలు అంతరిక్షంలోకి దూసుకురాగానే, ఒక సిరియన్ విగ్రహవాన్ని కూల్చివేయటం జరిగిందనీ, దానిచోటికుడు గాలి గుమ్మటం సహాయంతో భూమిమీదకు దిగటం కనిపించిందనీ ఆయన తెలిపారు.

మిగతా మూడు సిరియన్ విమానాలు వెనక్కి తిరిగి వెళ్లిపోయాయనిమాత్రం చెప్పారు.

తూర్పుగోలన్ ప్రాంతానికి ఆగ్నేయంగా జోర్డాన్‌నదిని మళ్లించేందుకు వినియోగపడుతున్న సిరియన్ ఇంజనీరింగ్ సాధన సంపత్తిని దాడికి లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు, నిన్న లక్ష్యిడ ఒక సిరియన్ మంత్రి పాలక వర్గపు ఇద్దరు ఛైజేరిలు సరిహద్దులు, మరొకటి గొలుపడటం సంభవించినట్లు సైనికప్రకటన పేర్కొన్నది.

ఇంజనీరింగ్ సాధనసంపత్తిని ఒక విమాన విధ్వంసక క్షిపణులతో దెబ్బతీసినట్లు ఇజ్రేలీవిమానాలు సురక్షితంగా తిరిగివచ్చినట్లు కూడా ఆ ప్రకటన తెలియజేసింది.

సవేదిక అడుగులు చేయటంలో జాగు చేస్తున్నది. 1963 ఏప్రిల్‌లో నిర్ణయము 15 నెలలకి ఇంకా ఏ విధమైన కృషి పే కమిషన్ చేయటం లేదు. ఇలా అంటే, త్వరలో పే కమిషనర్ అన్న పనిని పూర్తి చేయుగల దనటంలో సందేహం కలుగుతున్నది. రూపాయి విలువ తగ్గింపు, పే కమిషన్ పనిలో జాగు పిటిని ఐట్టి చేయవలసిన దాన్ని గురించి పునరాలోచించవలసిన అవసరం నిర్మదుతున్నది. తొపాత పరిస్థితి చేయిదాటి పోయే ప్రమాదం వున్నది.

జూలై 20 వ తేదీన జరిగే సంయుక్త కార్యావరణ సంఘం ప్రత్యేక సమావేశం పరిస్థితులను పరిశీలించి, సమీక్షించము, అవసరమైనయము అయిన కార్యక్రమం నిర్ణయించగలరు."

సిటీ అలవెన్సు నిరుత్సాహ జనకం

శ్రీ ఎ. శ్రీరాముల ఏమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14 రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల సంయుక్త కార్యకరణ సంఘం (జె. సి. ఎ.) సమావేశకర్త శ్రీ ఎ. శ్రీరాములు, సిటీ అలవెన్సు గురించి ప్రభుత్వం నిన్న చేసిన ప్రకటన పట్ల అసంతృప్తి వెల్లడించారు. ఒక పత్రికా ప్రకటనలో శ్రీ శ్రీరాములు ఇవేళ ఈ విధంగా అన్నారు :

"ఉద్యోగులు సిటీ అలవెన్సు గురించి ప్రభుత్వం నిన్న చేసిన ప్రకటనతో పూర్తిగా అసంతృప్తి చెందారు. 5 రూపాయలకు తక్కువ ఎప్పుడూ ఉద్యోగులకు సమ్మతం కాదని మేము ప్రభుత్వానికి పదే పదే విన్నవించాం. జూలైలో ముఖ్యమంత్రిని మేము కలసుకొన్నప్పుడు ఈ విషయం సూత్రప్రాయం చేయటం జరిగింది. అయినా, అక్కడ జీతం వచ్చేవారికి సిటీ అలవెన్సు రు. 5 నుంచి రు. 4 కి తగ్గించినందుకు మా లెంలో అసంతృప్తి కలిగింది. 600 రూపాయలు మధ్య ఉద్యోగులకు రు. 8 ఇస్తాం అని అన్నందులు ప్రభుత్వ ఆదుర్యాన్ని మేం గుర్తించాం కాని తక్కువ జీతాలు పొందేవారికి 4 రూపాయలే ఇస్తాలు మనటంలో మాకు అర్థం కనిపించటం లేదు. "అధిక సంఖ్యాకులైన వారికి సంతృప్తి కల్గించటంలో ప్రభుత్వానికి ఆసక్తి లేదని తేలిపోయింది.

ఒక మంచి ఇష్టంలేకుండా ప్రభుత్వం, ఈ నిర్ణయాన్ని ప్రకటన చేస్తే, పే కమిషన్, 1వ ఇష్టం వచ్చినంత టైము తీసుకొని గంరు."

వియత్నాం సమస్య

ఇందిర సూచనలకు క్రెమ్లిన్ విముఖత

మాస్కో, జూలై 14 వియత్నాం సమస్య పరిష్కారానికి భారతదేశం సూచించిన జెనీవా తీరు సభ ప్రతిపాదన క్రెమ్లిన్‌లో అంత మద్దతును పొందలేకపోవాలని పరిశీలకులు భావిస్తున్నారు.

క్రెమ్లిన్ మైత్రి సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ ప్రతిపాదనలు నేడు ఉద్ఘాటించారు. దీని వాటిపై శ్రీ కోసిగిన్ తమ ప్రసంగంలో తిట్టి ప్రస్తావన చేయలేదు. ఉపేక్షించారు. పైగా ఆయన "అమెరికా వియత్నాంలో చేస్తున్న సైనిక చర్యలను అంతర్జాతీయ స్థాయిన జరుగుతున్న ఆటవిక చర్యలన్నారు".

ఈ యుద్ధం అమెరికాను అంతర్జాతీయంగా ఏకాకి అయిపోయే పరిస్థితులకు దారితీస్తున్నది అని ఆయన నిశితంగా విమర్శించారు.

అయితే ఉభయ నాయకులు జెనీవా తీరు సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న విషయంపై కొన్ని షరతులతో అంగీకరించారని చెప్పబడ్డ

(మిగతా 4 వ పేజీలో)



ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన భారతప్రతినిధివర్గం, అధ్యక్షుడు టిటో వారుకత్వంలో యుగోస్లావియా ప్రతినిధివర్గం రెండు దేశాలకు అధికారుల అంతరాలమై జూలై 10 వ తేదీ వీడియోగో సమావేశమై చర్చిస్తున్న దృశ్యం. శ్రీ టిటోకు కుడివేపున యుగోస్లావియా ప్రధాని శ్రీ స్పాంబోలిక్, శ్రీమతి ఇందిరాగాంధికి కుడివేపున విదేశాంగమంత్రి స్వరణ్‌సింగు వున్నారు.

విజయవాడ కౌన్సిల్ రద్దును సవాలుచేసే రిట్ త్రోసివేత

— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 14 :

విజయవాడ పురపాలక సంఘాన్ని రద్దు చేయాలని సంక్రిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన సంజాయిషీ నోటీసు చెల్లదని సవాలుచేస్తూ శ్రీ షేక్ మస్తాన్ దాఖలు చేసిన రిట్ దరఖాస్తును జులై 5 వ తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే త్రోసివేశారు.

ఆ ఉత్తర్వుపై దాఖలు చేసిన రిట్ దారు తరపున శ్రీ పి. ఎ. చౌదరి పోజ అపీలును ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రయ్యారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ డి. కృష్ణారావు, న్యాయమూర్తి శ్రీ పోబుల న్యాయవాది శ్రీ కె. మాధవరెడ్డి వాదించారు. తీర్పు వెలువరించారు. అత్తి వారు.

ఇందిర ఉపన్యాసం "వాస్తవమైనదని"

సోవియట్ వ్యాఖ్యాత

న్యూఢిల్లీ, జూలై 14 : వియత్నాం విషయంపై భారతప్రధాని 'ఆల్‌ఆర్మ్' అనే సమైక్య అరబ్ రిపబ్లిక్ పత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో వెలిబుచ్చిన అభిప్రాయాలు వాస్తవికమైనవిగా వున్నాయనిచక సోవియట్ వ్యాఖ్యాత ప్రశంసించారు.

వియత్నాంపై ఒక తీర్మానం చేసిన వాల్సా ఒప్పందపు రాజ్యాల సమావేశానికి సంబంధించి వ్రాస్తూ, అమెరికా వియత్నాంలో చేస్తున్న బాంబుదాడులకు ప్రపంచంలో యెంతటి నిరసన వ్యక్తమైందో ఆ వ్యాఖ్యాత పేర్కొన్నారు.

ఆ సందర్భంలోనే భారతీయవైఖరిని ఉల్లేఖిస్తూ, శ్రీమతి ఇందిరాగాంధి అభిప్రాయాన్ని ప్రశంసించారు.

న్యూయార్క్ స్టాక్ మార్కెట్

	న్యూయార్క్ జూలై 14
ప్రారంభ ధర	22.25
ముగింపు ధర	22.25

దక్షిణ రైల్వే

నెం. 43&44 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లు

అత్తిలి స్టేషనులో ఆగుట

విజయవాడ, నరసాపూరు సెక్షనులో అత్తిలి స్టేషను వద్ద నెం. 43 మరియు 44 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లు 15—7—66 తేదీ నుండి ప్రయాణికుల రాకపోకలకుగాను రెండు నిముషముల కాలము ఆగ గలవు.

విజయవాడ, 7-7-1966 | పి ఆర్ చోప్రా, డివిజనల్ సూపరింటెండెంట్

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం

మా ప్రధాన వైద్యుల

ఆర్.శంకరనారాయణన్, B.A.Bl

ప్రసిద్ధ నిష్ణాత వైద్యులు చర్మవ్యాధులనివుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర,తెల్లమచ్చలు,చిడుము,సవాయి గజ్జలా వ్యాధులు గలవారు వారిని సంప్రదించి, ఔషధములు పుచ్చుకొనండి.

15—7—66, గుంటూరు : ఉడిపి కృష్ణభవన్, కైత్యరోడ్., 16—7—66 విజయవాడ : మోడరన్ కేఫ్, సామరంగం బ్లాక్, 17—7—66 తమ్మం మెమోరి కేఫ్, 18—7—66 వరంగల్, హోటల్ నటరాజ, 19 & 20—7—66 హైదరాబాద్ : తాజమహల్‌హోటల్ (కింగ్‌కోటి) సంప్రతించు వేళలు : ఉ.8-12 &సా.2-5

ANANDA VAIDYASALA, PALNI (S.I.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

(భారతప్రభుత్వ యాజమాన్య సంస్థ)

యూనిట్:హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్, రామచంద్రపురం, హైదరాబాదు—32.

నోటిఫికేషన్

(అప్రెంటీసుల చట్టముక్రింద శిక్షణ)

1966, జూన్ 21 తేది 9/66 నెంబరుగల ప్రకటనకు సంబంధించిన (అప్రెంటీసుల చట్టంక్రింద ఫిట్టరు, టర్నరు, బ్లాక్‌స్మిత్, మెషినిస్ట్ (మిల్లర్ & గ్రైండర్), ఎంక్వైరీక్లర్కు మరియు వెల్డర్ (గాస్&ఎలక్ట్రిక్, వృత్తులకు దరఖాస్తులు కోరబడినవి) దరఖాస్తులు అందుకొను ఆఖరుతేది **5—8—1966** తేదీ వరకు ఇందు మూలంగా పొడిగింపబడినది.

ఇజారా ప్రకటన

నెల్లూరుజిల్లా, వెంకటగిరితాలూకా, భల్లుకమువూరు గ్రామంలో వేంచేసియుండు శ్రీకాళహస్తీశ్వరస్వామివారికి సంబంధించి "దేవుని అంద్రిగ" అను మాగాణి సర్వే నెం. 204/1 ఎ. 54—18 సెంట్లున్నూ, పంద్రూలు పొలములో పై భూములకు ఆనుకుని 18 ఎకరముల పశువుల బీడున్నూ, సర్వే నెం. 207 యు. 4—02 సెంట్ల మెట్టయున్నూ, కలులువకు 1376 ఫసలీనుండి ఆరుసంవత్సరములకు 20—7—1966 తేది సాయంత్రము 3 గంటలనుండి సదరు దేవుని అంద్రిగ అను ప్రదేశములో బహిరంగ వేలములో ముత్తమముగానూ, భద్రపరుచుగానూ ఇవ్వబడును. సదరు పొలము, పొరుదలకు గాను లోయనగుంట పెద్ద చెరువు ప్రత్యేకింపబడియున్నది. సదరు పొలం కండురుగకలిగి వేరుశనగ, మొగు వగైరా వాణిజ్య పంటలకుకూడా అనుకూలమైన ఉన్నది. పంటయువారు రు. 1000 వెయ్యి రూపాయలు ధరావిత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. వివరములకు గూడూరు దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ఎ. యల్. నరశింహయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్ట్రీట్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షావ్-రోడ్, బొంబాయి—1

మద్రాస్ / పోర్ట్‌బ్లయర్

S. S. 'ఇస్లామి'

పైవొక ప్రయాణికులతో పోర్టు బ్లయర్‌కు 16—7—1966వ తేదీన బయలుదేరును. పొకలో ఎక్కి నిర్వాట్ల జె.జి.వండు న. 2 గంటలనుండి ప్రారంభమగును. అటుపై ప. సా. 6 గం.కు నౌక రేవు వదలును.

15వ తేదీ మధ్యాహ్నములోగా రిజర్వేషను చేరవేయని సరుకులు ఈ నౌకలో పంపబడవు పోవడమునకు రావు, రవాణాదారులు వీటిన్నంతత్వరగా సరుకులు అందజేయబడుచున్నవని ప్రయాణికులు తమ వెంట మామూలుగా తీసుకొని పోదగిన లగేజీకంటె అదనంగా తీసుకొని పోవుటకు అనుమతింపబడరు. అట్లు తీసుకొని పోవలసిన యెడల ఒకదినము ముందుగ తెలియు చేయవలెను. ప్రయాణికులు తమకు కావలసిన టిక్కెట్లను 48 గంటలకు ముందుగా వచ్చి అందుకొనవలెను. కావలిసిన ఇతర వివరాలకు ఏజెంట్లను సంప్రదించండి

ఏజెంట్లు:

కె. పి. పి. సేక్ మహమ్మద్ రవుథర్ & కో., 41, లింగిచెట్టివీధి, మద్రాసు—1.

ఫోన్: 22761 తంతి: SHIPINDIA

మూడవ ప్రణాళికలో 25% ఎగుమతులవృద్ధి

కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 13:

మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికలలోకంటే మూడవ ప్రణాళికాకాలంలో భారత దేశపు ఎగుమతులు 20 నుండి 25 శాతం పెరిగినట్లు నేడు విడుదల చేయబడిన అధికార పూరితమైన లెక్కలవలన తెలుస్తున్నది.

వాణిజ్యమండల పరిశీలనకై కేంద్ర వాణిజ్య శాఖ యీ ప్రకటన విడుదల చేసింది. అంతకు ముందు శతాబ్దంలో ఎగుమతులలో కనబడిన వృద్ధత మూడవ ప్రణాళికాకాలంలో తొలగి పోవు పట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఇటీవల ఎగుమతులలో కనబడిన పురోగతిని వాణిజ్యమండలి పత్రికల బొంబాయిలో సమావేశమైనప్పుడు చర్చిస్తుంది.

ప్రభుత్వం విడుదల చేసిన లెక్కల ప్రకారం సాంప్రదాయకంగా ఎగుమతులు బరువుతున్న తేయాకు, పత్తువస్త్రాల ఎగుమతులు తగ్గిపోయాయి. అయితే ఇంజనీరింగ్ వస్తువులు, టపాయనాల. రబ్బరు వస్తువుల ఎగుమతులు పెచ్చు అయినందున యీలోటు పూడిపోయింది.

మూడవ ప్రణాళికాకాలంలో మలేక విషమేమంటే అమెరికాకుభారతదేశమండిపెచ్చుగా ఎగుమతులు జరగటం. రెండవ ప్రణాళికా కాలంలోకంటే మూడవ ప్రణాళికా కాలంలో భారత దేశంనుండి నల్లథైబ్రా శాతం ఎక్కువగా అమెరికాకు ఎగుమతులు జరిగాయి.

తూర్పు యూరోప్ దేశాలకు తెడవ ప్రణాళికా కాలంలో 6 శాతం ఎగుమతులు జరిగితే, యీ సంఖ్య మూడవ ప్రణాళికా కాలంలో 15 శాతానికి పెరిగింది. 'ఇకవ' దేశాలకు ఎగుమతులు విరివిగా అభివృద్ధి అయినప్పటికీ ఆ దేశాలతో మాత్రం ఎగుమతులు సక్రమ కాలేదు.

ఇంగ్లాండుకు జరిగే ఎగుమతులలో పంచవత్సరానికి సరాసరి వున్న 170 కోట్ల రూపాయల విలువ సరుకు 160 కోట్లకు పడిపోయింది. అట్లాగే పశ్చిమ యూరప్ దేశాలకు జరిగిన ఎగుమతులలో కూడ 39 శాతం నుండి 38 శాతానికి పడిపోయినవి.

1961—62 సంవత్సరం నుండి 1965—66 సం. వరకు 3,812.39 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయి. అంటే సంవత్సరానికి సరాసరి 762.48 కోట్ల రూపాయల ఎగుమతులు భారతదేశం చేసింది.

1965—66 సంవత్సరం వర్షాభావం వల్ల పంటలు పాడుకొనుంటా వుండినట్లయితే ఎగుమతులు యింకా పెంపొంది వుండేవని యీ అధికార పత్రములో పేర్కొన్నారు. ఇది యిట్లా వుండగా గత సంవత్సరం భారత్ పాక్ పోరాటంవలన కొన్ని చుట్టుపట్ల దేశాలకు జరిగే ఎగుమతులు తగ్గిపోయాయి. పంచదారవంటి పదార్థాలకు అంతర్జాతీయంగా ధర పడిపోవటం వలన ఎగుమతులవలన ఆదాయంతగ్గిపోయింది.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అంతర్జాతీయ వ్యాపార పరిస్థితి గురించి ప్రకటనలో కేంద్రవాణిజ్య శాఖ పేర్కొంటూ గతం బడుగు దేశాల వ్యాపారం అభివృద్ధి చెందిన మాచనలు కనిపించలేదనీ, మూడవ ప్రణాళికాకాలంలో విత్యావపరపరకులు ఎక్కువగా ఎగుమతి చేయటానికి భారతదేశం ప్రయత్నించిందనీ పేర్కొన్నది.

—:o:—

పాట్నాలో కృత్రిమ వర్షం

పాట్నా, జులై 13 పాట్నాలో నిన్న మధ్యాహ్నం కృత్రిమవర్షతుల్యంద్వారా వాన కురిపించటం జరిగింది.

పాట్నా విశ్వవిద్యాలయంలో యు. జి. సి. ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీ సుబోధ్ కుమార్ ఘోష్, దజను లేటెక్స్ బెలూన్లలో మాత్రగా దంచబడిన ఉప్పును నింపి నిన్న మధ్యాహ్నం 1—30గంటలకు ఇంజనీరింగ్ విద్యాసంస్థ ఆవరణలోనుంచి అంతరిక్షంలోకి వదలి పెట్టారు.

పాట్నా పనివాలయానికి రెండు ఫర్లాంగులు తూర్పుగా ఉన్న ఇంజనీరింగ్ విద్యా సంస్థముందు ఈ ప్రయోగం చూడటం కోసం జనం గుమికూడారు. బెలూన్లు ఒకదాని వెనక మరొకటి పైకి వెళ్లి ఆకాశంలో క్రేన్ దాన్ని వారు చూశారు.

బెలూన్లదల్లి మధ్యాహ్నం మూడు గంటల నది నిముషాలవరకు మూడుసార్లు ఆగి ఆగి జల్లులు పడ్డాయి.

ఒకే పసుపులో ఏడుగురు శిశువులు

రాజపిప్లా (గుజరాత్), జులై 13: మొన్న ఆదివారము, బ్రోచ్‌జిల్లాలోని లఖిగ్రామంలో ఒక స్త్రీ ఏడుగురు శిశువులను ప్రసవించింది. వీరిలో 5సురు మగశిశువులు, ఇద్దరు ఆడ శిశువులు. ఈ జనసవార్త ఇక్కడ నేడు తెలిసింది.

తల్లి, ఏడుగురు పిల్లలు బాగుగా కులాసాగా ఉన్నట్లు వార్త తెలుపుతున్నది.

బొంబాయికి నీటిసప్లై మెరుగుపడని పరిస్థితి

(వ పేజీ తరువాయి)

అత్యధికంగా వీరు వినియోగించుకునేపాటిలో ఉన్నాయి. ఈ మిల్లులలో 2.15 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి 16 లక్షల రూపాయలు వేతనంగా చెల్లింపబడుతాయి. ఈ మిల్లులలో 42 లక్షల మీటర్ల గుడ్డ, లక్షకిలోల నూలు, తయారు అవుతుంది.

తటాకాల ప్రాంతంలో వానలు పడగా కురిసిన వన్నవార్త పగర పొదలేమ అనుదు రవుల్ని చేసింది.

పగలంలో రేపటినుంచి రోజుకొకపూట నీరు వస్తుయిచేయాలని పగరపాలక సంఘం నిర్ణయించింది, హైడ్రాలిక్ ఇంజనీర్ శ్రీ భిసే పత్రికా విలేకరులతో చెప్పారు. ఇంత వరకూ రోజుకు రెండు తడవలు నీరువస్తు అవుతున్నది.ఈ కొత్త నిర్ణయంమూలంగా50 కోట్ల గ్యాలన్ల నీరు పొదుపు అవుతుందని, ఆయన అన్నారు.

వానలు కురుస్తున్న మూలంగా పగరం నుంచి ప్రజలను బాధ చేయుంటే యోచన ప్రస్తుతానికిలేదని, ముఖ్యమంత్రి వాయక్ నిన్న ప్రకటించిన విషయం ధరువరులను విదితమే.

పగరంలోని పశువుల పాకలకు, కొట్టాలకు నీటిమట్టాలు విలిపివేయాలని పగరపాలక సంఘం నిర్ణయించిందని శ్రీ భిసే చెప్పారు.

తటాకాలన్ని ప్రాంతంలో భారీవర్షాలు కురుస్తున్నవని పేర్కొన్న శ్రీ ఎస్.ఆర్.పటక్కర్ పగరపాలక సంఘం సమావేశంలో నిన్న సాయంత్రం ప్రకటించగా, సభ్యులు ఎంతో హర్షం వెలిబుచ్చారు.

నిన్న సాయంత్రం మూడున్నర గంటలకుజరిగిన పగరపాలక సంఘం స్థాయీ సంఘం సమావేశంలో 'వానలు కురుస్తున్నవని' మేయర్ ప్రకటించగా సభ్యులు హర్షధ్వానాలుచేసి, వానలు కొనసాగుతున్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

బొంబాయిపగరంనుంచి ప్రజలను తరలించవలసివస్తే అందుకు అవసరమైన ఒక పథకాన్ని రైల్వేశాఖ సిద్ధంచేసి ఉంచింది. పగరానికి అదనంగా నీరు వస్తుయిచేయటానికి ప్రత్యేక రైలు వడిపేవేళకాన్నికూడా రైల్వేశాఖ రూపొందించింది.

రైల్వే శాఖ పునరావాస పథకం ప్రకారము రోజుకు, 12 నుంచి పదిహేను వేల మంది ముంబాయి, అహమ్మదాబాద్, తదితర స్టేషనులకు 8 ప్రత్యేక రైళ్లలో తరలింపబడుతారు. మామూలుగా బొంబాయి నుంచి ఎయిలుబేరే రైళ్లకాక అదనంగా ఈ ఎనిమిది నడుస్తాయి.

బొంబాయి రిజర్వాయర్‌లో నీరు

బొంబాయి, జూలై 14 :— బృహత్తర బొంబాయిలోని, వేటిని నిల్వ చేసే అయిదు తటాకాల్లోను కటిని ఈ నెల పదవ తేదీన 80 వేల మెగా లీటర్ల నీరు ఉన్నదని అధికారుల లెక్కలు తెలుపుతున్నాయి. గత ఏడాది జూలై 10వ తేదీన అన్నా ఆరవై వేల మెగా లీటర్ల నీరు ఉన్నది.

జూలై తొమ్మిదవ తేదీతో అంతక్రిందటి పగరంలో పగరానికి 61 వేల మెగా లీటర్లకు కొద్దిగా ఎక్కువగా నీరు నిల్వలు చెయ్యబడింది. అయితే ఆదివారి అయిపోవటం మొదలైన అంశాల వల్ల మొత్తం ఎనిమిది వేల లీటర్ల మేరకు ఈ తటాకాల్లోని నీరు తగ్గిపోయింది.

టాన్సా తటాకం వద్ద క్రితం ఏడాది జూలై 10 వరకూ 267 మిల్లీ మీటర్ల వాన కురవగా ఈ ఏడాది 3 మిల్లీ మీటర్ల వాన కురిసింది. వైతర్ణా వద్ద క్రితం ఏడాది 228 మిల్లీ మీటర్ల వానకురవగా ఈ ఏడాది 5 మిల్లీమీటర్ల వాన కురిసింది.

వైద్యము

రిజిస్ట్రర్డుచిత్రకూటకొండమూలిక తేది1—8—66పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటేఉబ్బసం,లామ్నూపదేశం, దగ్గు,పూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. Manager. Sri Mahatma Nagababa Ayurvedashram P.o. Caitrakot U P.

హోమియోపతి

తెలుగులోకూడ హోమియోపతి వైద్యముపై పోస్టల్ ట్యూషన్‌ను ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి'B' రిజిస్ట్రేషన్‌నుసంపాదించ నందీకు లగుట కును ఇది మిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

హెచ్చరిక

పినిసెట్టి సీతారామస్వామి ప్రొప్రయిటరు మేసర్స్ వాల్ స్టోర్సు,మెయిన్‌బజారు,ఏలూరు. అందరికి తెలియజేయునది ఏమనగా : నాకు దత్తుడనని చెప్పుకుంటూ నా కొట్లో అప్పు దప్పుడుంటూ నా మరదలు కుమార్తె కోసం శోధిస్తే అనవసరపు అక్రమపుదగా ప్రోనోట్లువగైరాలు వ్రాయించుచున్నట్లు నాకు తెలియవచ్చినది. అతను నా దత్తుడు కాదు. అతని దత్తత చెల్లదు. అతను చేయు ఏ ట్రాన్సాక్షన్ వల్లగాని, నా ఆస్తినిగాని బైండు చేయుట. సదరు వ్యక్తి నా బంధువులేడు. ఇప్పుడుఎక్కడ ఉంటున్నాడో తెలియదు అని ఇందు మూలంగా తెలియజేయుడమైనది.(సం) పినిసెట్టి సీతారామస్వామి.

చీరాల మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ది. 29—7- 66నాటి సాయంత్రము 4—00 గంటలవరకు రు. 60,020 ల మొత్తము విలువకు సంబంధించిన రోడ్లు, బిల్డింగు షెడ్లు మొదలగు పనులకు సంబంధించిన సీల్డు టెండర్లు శ్రీ సెక్రెటరీ అండ్ స్పెషల్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అనుమతి పొందినవారిచేగాని తీసుకోబడి, అవి ఆ రోజు సాయంత్రము 4—05నిముషములకు హాజరు కాబడిన కాంట్రాక్టర్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూలు ఫారము ఒక్కొక్కటి రు. 1—02 చొప్పున ది.26—7—66లోపున సదరు ఖరీదు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవచ్చును. పనుల వివరములు దాని ధరావత్తులు ఆఫీసు పనివేళలు కాలమందు మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

(సం) వి చంద్రారెడ్డి, సెక్రెటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు.

3 తెలంగాణా జిల్లాలలో వర్షాభావం: మంచినీటి కొరత

వరంగల్, జులై 13 : వరంగల్, ఖమ్మం కరీంనగర్‌జిల్లాలలో వర్షాభావంవలన ప్రజలు ఆందోళనచెందుతున్నారు. చాలా చెరువులలో నీటిమట్టము మామూలు స్థాయికంటే చాలా తగ్గిపోయింది. మంచి నీటికొరత తీవ్ర సమస్యగా పరిణమిస్తున్నది.

పరిస్థితి ఇంకా విషమిస్తే జిల్లాలలో ఇది వరకెన్నడూ లేనంతటి తీవ్ర క్షామం సమ్రందని, గనుక ఆహారధాన్యాలు, అవసర సరుకుల సక్రమంగా సరఫరాఅయ్యేందుకు గ్రామప్రాంతాలలో పొకమకాణాలను పారంభించేందుకు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి అన్నారు.

భారత్ పాక్‌ల మధ్య సమావేశం విషయం

రావల్పిండిలో పరిశీలిస్తున్నట్లు వెల్లడి

రావల్పిండి, జూలై 13: భారత పాకిస్తాన్‌ల మధ్య మంత్రివర్గస్థాయిలో చర్చలకు పూర్వరంగం కొనసాగుతూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భారత దేశం సూచనను పాకిస్తాన్ ప్రస్తుతం పరిశీలిస్తున్నట్లు ఒక విదేశాంగప్రతినిధి పత్రికల్కత చెప్పారు. ప్రతిపాదించబడిన సమావేశం ఉద్దేశం భారత పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలను మామూలుగా ఉండేలా చేయడమేనని ఆ ప్రతినిధి అన్నారు.

బ్రాడీపేటలో రైల్వే ఓవర్ బిడ్జి

నిర్మాణం ఖర్చుకు గుంటూరు పురపాలక సంఘం ఆమోదం

గుంటూరు, జూలై 14 : గుంటూరు పురపాలక సంఘం శ్రీ ఎస్. అంకమ్మ అధ్యక్షతన సమావేశమై బ్రాడీపేట 1వ లైను 8వ అడ్డ రోడ్డువద్ద రైల్వే క్రిస్టల్‌పై ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి అధ్యక్షులు రు. 8000 లు మంజూరు తీర్మానించారు.

ఈ మొత్తములో సగ భాగం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

ఓవర్ బ్రిడ్జి తీర్మానాన్ని ప్రవేశపెడుతూ పురపాలక సంఘ సభ్యులు శ్రీ జంధ్యాల కోటేశ్వరరావు తాము రైల్వే మంత్రిత్వశాఖలో, రైల్వే బోర్డుతో జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలను సభకు వివరించారు.

పాత గుంటూరులోని ఏపాతి హాస్టలులో శ్రీమతి పురపాలక కమలా హామంతరావు హైమ్మాన్లకు వసతి సౌకర్యం కలుగజేయుటానికి పురపాలక సంఘం చురుకైన తీర్మానంచేసింది. శ్రీ దేవిరాజు వెంకటరావు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. కొన్నిటు ఇంకా మరికొన్ని తీర్మానాలుకూడా ఆమోదించింది.

కరీంనగర్ జిల్లా పరిషత్

కావలయును

కరీంనగర్ జిల్లాలోని జిల్లాపరిషత్ మరియు పంచాయితీ సమితుల అధ్వర్యమునగల క్రింద తెలిపిన ఉద్యోగములలో నియమించబడుటకు తేదీ 26—7- 1966 సా. 5—00 గంటలవరకు దరఖాస్తులుకోరబడుచున్నవి. అర్హతలుగలఅభ్యర్థులు జిల్లా ఎన్నికసంఘమునెదుటకు జిల్లాపరిషత్ కమిటీహాలులో ఈ క్రింద తెలిపిన తేదీలలో ఉదయం 10—30 గంటలకు తమ స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకుహాజరుకావలయును.

1) 2—8—1966 ... 1నుంచి 10 వరకుగల క్రమసంఖ్యలోని ఉద్యోగములు
2) 3—8—1966 ... 11 నుంచి 12 వరకు ,, ,,
3) 4—8—1966 ... 13 నుండి 16 వరకు ,, ,,

ఎన్నికకాబడిన అభ్యర్థులు అవసరమైనచో నిర్ణీతశిక్షణ పొందవలసియుండును. దరఖాస్తులు సాధారణ కాగితముపై అభ్యర్థుల స్వదస్తూరితో ఈ క్రింది వివరములతో నుండవలయును.

1. ధరఖాస్తు చేస్తున్న ఉద్యోగము పేరు.
2. అభ్యర్థి పూర్తి పేరు (పిడి అక్షరములతో)
3. తండ్రిపేరు.
4. ప్రస్తుత చిరునామా.
5. శాశ్వత చిరునామా.
6. ఎ) స్వంత తాలూకా మరియు జిల్లా.
బి) పుట్టిన తేది, స్థలము
సి) 26—7—1966 నాటికి వయస్సు.
7. విద్యార్హతలు (చదివిన పబ్లిక్కులతో)
8. ప్రాంతీయభాషలో అర్హత లేదా ?
9. ఇతర అర్హతలు అనగా స్టెనోటైపింగ్, ఎస్. సి. సి., లేక ఎ. సి.సి. పగ్గాలా, పొచ్చు విద్యార్హతలు అనగా పి. యు. సి. పాలిత్రైన లేక డిగ్రీ పాలిత్రైన కూడ తెలియజేయవలెను.
10. గడచిన అయిదు యేండ్లలో ఒక సంవత్సరమువకంటె పొచ్చు కాలము నివసించిన చిరునామా.
11. ఇదివరకు చేసిన ఉద్యోగము పేరు.
12. ఇదివరకు అభ్యర్థి జిల్లా ఎన్నికసంఘమును ఎదుటకు హాజరయి యున్నాడా ? ఉన్నట్లయితే ఇంటర్వ్యూ తేదీ,ఇంటర్వ్యూ చేయబడిన ఉద్యోగము పేరు, దాని ఫలితము.
13. షెడ్యూలుకులము లేక షెడ్యూలు తెగలు లేక వెనుకబడిన వర్గములకుచెందిన విషయము.

దరఖాస్తులుగల కవరుపైన "Application for the Post of....." అని వ్రాసి,కరీంనగర్ జిల్లాపరిషత్, సెక్రటరీ వారికి పంపవలయును. ధృవీకరించబడిన పట్టిఫికేట్ల నకలు ప్రతులమాత్రము దరఖాస్తుతో జతపర్చవలయును. అర్హతలు, వయోపరిమితి, జీతంస్కేళ్లు, అనుమతించబడు పారితోషికములు (మినహాయించి మరియు, నిబంధనలు వగైరా వివరములు ఒక్కొక్క ఉద్యోగమునకు ఎదురుగా తెలుపబడినవి. దరఖాస్తులు నిజాం రాష్ట్రములో తెలంగాణాలో 15 యేళ్లకు తక్కువగాకుండ నివాసముంటూ, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారిచే అర్హతనిచ్చు సర్టిఫికేటు కలిగియుండవలెను. ముల్కి అభ్యర్థులు అభించనివిక్షములో ఆంధ్రప్రాంతములోని అభ్యర్థులను బి.యుడి. ఆఫీస్టెంట్లు మరియు గ్రామసేవికలుగా తీసుకొనబడుదురు. కరీంనగర్‌జిల్లాకుచెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

ప్రతి దరఖాస్తుతోపాటు రు. 5 (అయిదు రూపాయలు) మాత్రము రుసుమును కరీంనగర్ జిల్లాపరిషత్ పాలకు ఈ క్రింద తెలిపిన శిక్షణక్రింద సేవింగ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, కరీంనగర్ లేక కరీంనగర్‌లోని ఏదేని ప్రభుత్వ ఖజానాలో చెల్లించవలెను. ఈ రుసుము తిరిగి యివ్వబడదు.

T. Deposits and advances-Deposits not bearing interest-jii. other deposits - Deposits of Local fund A . District fund 1 (b) Zilla Parishad fund Karimnagar for fee the Post of.....

అధికముగా చెల్లించివంతుకు రుజువుగా చెలామణి దరఖాస్తుకు జతపర్చవలెను. పై రుసుమును క్రూపచేయబడని ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాకూడ కరీంనగర్ జిల్లాపరిషత్ సెక్రటరీ వారికి కరీంనగర్ పోస్టు ఆఫీసులో చెల్లించబడునట్లు జమచేయవచ్చును. పోస్టల్ ఆర్డరును దరఖాస్తుతో పాత్రమే పంపవలయును. ఇతరవిధములుగా చెల్లింపులు అంగీకరించబడవు. ఎట్టి పరిస్థితులలోనూ యీ రుసుము తిరిగి యివ్వబడదు. షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలకుచెందిన దరఖాస్తుదారులు ఎటువంటి రుసుము చెల్లించనవసరములేదు. కాని ఆ అభ్యర్థులు తమ దరఖాస్తులతోపాటు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు లేక తహసిల్దార్ లేక డిప్యూటీ తహసిల్దార్ లేక జిల్లా పంచాయితీకారిచేగాని ఇవ్వబడిన కాస్ట్ సర్టిఫికేట్‌ను దరఖాస్తులకు తప్పక జతపర్చవలయును. ఇచ్చటికే ప్రభుత్వము లేక ప్రాంతీయ సంస్థలలో పనిచేయుచున్న వ్యక్తులు తమ దరఖాస్తులను పై తెలిపిన అవసరములను భర్తీచేయుచు తాము పనిచేయు కార్యాలయము, అధికారిద్వారా పంపులపర్చవలయును.

26—7—1966 తేదినాటికి అభ్యర్థుల వయసు 18 యేళ్లు పూర్తియై 30 యేళ్లు లోపుగా నుండవలెను. నిర్ణయించిన వయోపరిమితి షెడ్యూలు కులములు/తెగలు, వెనుకబడిన వర్గముల అభ్యర్థుల విషయములో 5 యేళ్లవరకు సడలింపు చూపబడును.

ఎన్నికకాబడిన అభ్యర్థులు తెలుగులో నిర్ణీత అర్హతలు కలిగియుండనియెడల ప్రొబేషన్ కాలములోగా తెలుగులో మూడవ తరగతి లాంగ్వేజి పరీక్ష ఉత్తీర్ణులు కావలయును. లేనియెడల ఇంక్రిమెంటు ఆపివేయబడును. పదవ నిర్ణీత పరీక్షను వర్క్సులో చేరిన మూడు యేండ్ల లోపలకూడ ఉత్తీర్ణులు కానియెడల వారు ఉద్యోగమునుండి ఏ నోటీసు లేకుండ తొలగింపబడవచ్చును.

పై నిబంధనల ప్రకారములేని దరఖాస్తులు పరిశీలించబడవు.

ఉద్యోగ నెం.	పేరు	జీతం స్కేలు	సమారు ఖాళీలు	వయోపరిమితి	విద్యార్హతలు, షరతులు మరియు నిబంధనలు
1	2	3	4	5	6
1.	బి. ఇడి. అసిస్టెంట్లు	130—5—155—7½—200—10—250.	33	18—30	స్కైమ్సు, అప్పనల్‌గా లెక్కలు, ఇంగ్లీషు, సోషియల్‌స్టడీసు బోధించగల శిక్షణ పొందిన పట్టభద్రులు శిక్షణ పొందిన లేక పొందని పాసు గ్రాడ్యుయేట్లకు క్రమముగా162—50అండ్130—00—రూ. ప్రారంభ వేతనము యివ్వబడును. శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్లకు రు. 145/— శిక్షణ పొందని వారికి రు. 80—150 స్కేలులో రు. 100/— ప్రారంభ వేతనము యివ్వబడును. శిక్షణ పొందినవారు అభించనియెడల శిక్షణ పొందనివారని తీసుకొనబడుదు. తెలంగాణా మరియు ఆంధ్రలోగల రిజిస్టర్డ్ శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్లుకూడ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ వారిచే నిర్ణయించిన నిబంధనల మేరకు దరఖాస్తు చేయవచ్చును.
2.	తెలుగు పండిట్ లు గ్రేడు I.	130—5—195—7½—250—10—250.	20	18—30	1) రాష్ట్రములోని గుర్తించబడిన యూనివర్సిటీ పండితదరు పబ్లిక్సుపు పార్టు II క చదివి (బి.ఒ.ఎల్.అలు పట్టులియవో) లేక బి. ఎ. డిగ్రీ అలు వచో పార్టు III క్రింద చదివి పాసయిన డిగ్రీ. 2) రాష్ట్రములోని ఒక యూనివర్సిటీ యొక్క టీచింగ్ డిగ్రీ (లేక) 1. ఎం. ఎం. ఎల్. పి. లేక పాలో. ఎం. పి. పూర్తిచేసియుండవలెను 2. రాష్ట్రములోని ఒక యూనివర్సిటీ యొక్క పోరియంటల్ టైటిల్ తెలుగు ప్రధానాంశముగా పొంది యుండవలెను. 3. పండిట్స్ శిక్షణలేక పెకండరీ గ్రేడు శిక్షణ విజయవంతముగా పూర్తిచేసి యుండవలెను.
3.	తెలుగు పండితులు గ్రేడు II.	100—150	84	18—30	1. రాష్ట్రములోని ఒక యూనివర్సిటీ నుండి తెలుగు ప్రధాన విషయముగా పొందిన పోరియంటల్ టైటిల్ (D. O. L.) 2. పండిట్స్ శిక్షణ లేక పెకండరీ గ్రేడు శిక్షణ.
4.	టీచర్	80—4—43	18—30		1. టీచర్ ఎడ్యుకేషన్ లోయర్ గ్రేడు
5.	డ్రాయింగు మాస్టర్లు	80—4—100—5—150.	15	18—30	పండు ప్రభుత్వ టీచర్స్ సర్టిఫికేట్ డ్రాయింగులో ఒక గ్రూపు సర్టిఫికేట్‌లో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ హయ్యర్ గ్రేడు. లేక హయ్యర్ గ్రేడు టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ లేక హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాల నుండి (ఎ) పెంటింగు లేక (బి) శిల్పము లేక (సి) కమర్షియల్ ఆర్ట్ లేక డ్రాయింగు పరీక్షలు గ్రేడు II ఇంటర్మీడియేట్ సర్టిఫికేట్ పరీక్ష మరియు హైదరాబాద్ ఫైన్ ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాల నుండి పొందిన డ్రాయింగు అండ్ మాన్యుయల్ లేక టీచర్స్ ట్రైనింగు కోర్సు లేక డ్రాయింగులో ఒక సర్టిఫికేట్ మరియు మద్రాసు ప్రభుత్వ డ్రాయింగు సబ్జక్టులో టీచర్స్ ట్రైనింగ్ సర్టిఫికేటు.
6.	క్లాస్ టీచర్	24	18	30	1. VIII తరగతి ఉత్తీర్ణులు కావలెను 2. ప్రభుత్వ టెక్నికల్ టీచర్స్‌

బొంబాయికి నీటిసప్లయి మెరుగుపడని పరిస్థితి

తటాకాల నీటిమట్టం పెరగలేదని మేయర్

ప్రకటన: నగర వీధుల్లో జన కోలాహలం

బొంబాయి, జూలై 14:

బొంబాయి నగరంలోనూ, పరిసరాలలోనూ నిన్న భారీగా జల్లులు పడినప్పటికీ నంతృప్తికి తావులేదనీ, నీటి పరిస్థితి మెరుగుకాలేదనీ, నీటిని దాదుపు చేసేందుకు అన్ని చర్యలూ ప్రయత్నాలూ కొనసాగుతాయనీ, బొంబాయి మేయర్ శ్రీ ఎస్. ఆర్ పట్కార్ నేడిక్కడ చెప్పారు.

బొంబాయికి నీటిసప్లయిచేసే వైతర్ణీ, టాప్సీతటాకాల ప్రాంతంలో నాలా వర్షపు మేరా వర్షంపడింది, ఆయన పీ.టీ.ఐ. విలేకరితో అన్నారు.

మిన్నర్రాత్రి ఎనిమిది గంటలవరకూ వైతర్ణీ తటాకం ప్రాంతంలో 18.4 మిల్లీమీటర్ల వర్షం, టాప్సీ ప్రాంతంలో ఆరు మిల్లీమీటర్ల వర్షం కురిసిందని అధికారవర్గాలవారు నిన్న అర్ధరాత్రి తెలియజేశారు.

పోస్టాఫీసు వద్దనా వాటలు కురవగా, నీటికి విడ్డిలో సంక్షుభితమైన పరిస్థితి నెలకొంటుందని భావించి, నిన్న ఉదయం మూడ. గంటలపాటు, సాయంత్రం నాలుగు గంటలపాటు వాహన కుపవటంతో వాహనాల ప్రయాణం తెరిపివడ్డాయి.

నిన్న సాయంత్రం భారీగానే జల్లులు పడ్డాయి. బయటలోని పెద్ద ప్రాంతాలలో వరదనీరు, పిల్లలు పొర్లాడితేకంతో, పరిసర వీధులలో వృత్యంచేస్తూ గోడలెక్కారు. మోకాలు లోతున నిలిచిన నీటిలో కొందరు తొర్లారుకూడా.

టాంగాలలో ప్రయాణిస్తున్నవారు, వైపలబ్రాదుల మేనుకోవటానికి నిరాకరించి, పెల్లుబికే అవందంతో వాటిలో తడికారని తెలియవచ్చింది.

బొంబాయికి నీరుసప్లయిచేసే వైతర్ణీ, టాప్సీ తటాకాలపద్ద భారీగా వర్షాలు కురిసిన విన్న వార్త ప్రజలను పరిలక పొర్వపుదాం తీసుకుళ్ళివేసింది.

వైతర్ణీపద్ద ఆరుగంటలపాటు, టాప్సీ వద్ద మూడు గంటలపాటు ఆగిఆగి వాన కురిసిందనీ, మహాపాలక వర్గం అధికారులు చెప్పారు. అయితే ఈ రెండు తటాకాలలో నీటిమట్టం పెరుగుటూ వెప్పుకోదగ్గంతగా పెరుగలేదు.

మహారాష్ట్రకు ప్రక్కన ఉన్న అరేబియా మహాసముద్రంలో పీర్పడిన వర్షపుమైన ఒత్తిడి గుండం ఫలితంగా, రాష్ట్రంలోనూ, బొంబాయి లోను నిన్న రెండు మూడు రోజులలో తాత్కాలికంగా వర్షాలు కురవవచ్చనికొలాలా లోని వాతావరణ పరిశోధనాలయం నిన్న ప్రకటించింది.

అయితే మళ్ళలోను, బొంబాయికి నీరుసప్లయి చేసే తటాకాలున్న ప్రాంతంలోను నిన్నే ఇంకా వైపు గంటలలో భారీ వానలు కురవజేయిస్తున్నాని ఆ ప్రకటన తెలుపుతున్నది.

విద్యాసంస్థలు మూతపడి, నగరంనుంచి తరలి పోవలసిన పరిస్థితి ఏర్పడబోవ్వదని భావిస్తున్నప్పటికీ అదుపులో వానలు ప్రజలకు ఉల్లాసాన్ని తెలిపని కలిగించాయి.

నిన్న వరదలోని పిల్లి, కామికలున్నలన్నీ మూసివేయబడంవల్ల, మూడుకోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి దెబ్బతిన్నదనీ, అందుచే లక్షల మందికిపైగా కార్మికులు పనిదొరకలేదని తెలుస్తున్నది. వారికి అందనిపక 40 లక్షల రూపాయల వేతనాలలోను పిం, పత్రం ప్రకారం, రుణమాఫీలుగాను వారికి అదిస్తుంది.

బొంబాయిలో ఉన్న అన్ని జనరిల్లలు

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రరాజకీయాల్లో పి. వి. జి. వైఖరి

పి. వి. జి. ప్రకటన పూర్తి వివరాలు

హైదరాబాద్, జూలై 14:—

రాష్ట్ర రాజధానులలో తన వైఖరి వివరిస్తూ శ్రీ పి. వి. జి. రాజు నిన్న మధ్యాహ్నం పత్రికా విలేకరుల సమావేశంలో జారీ చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. "శ్రీ పంజేటి శెట్టి, శ్రీ పంజేటిపద్మాల కలయికను రాష్ట్ర శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ప్రతివారు పరిశీలించాలి. నాకు సంబంధించినంత వరకు, నారెడ్డి కలయికవల్ల యావత్తు దేశానికి పార్టీకికూడా మంచిదని నేను భావిస్తున్నాను. నా వైఖరి గురించి మిత్రులు (పత్రికలు) వ్రాస్తున్నారు. అంటే నేను ముఖ్యమంత్రితో ఉన్నానా లేక ఆయనకు వ్యతిరేకంగా ఉన్నానా? అని దాని అర్థం. ఈ ప్రశ్న ఎందుకు ఉత్పన్నమవుతున్నదో నాకు తెలియదు. (పత్రికలకు సంబంధించినంతవరకు నేను ముఖ్యమంత్రితోనే ఉన్నానని పునర్ఉటం చెప్తున్నాను. పార్టీకి సంబంధించినంతవరకు (ప్రజాస్వామ్యములో నాకు విశ్వాసం ఉంది. (ప్రజాస్వామ్యం అన్నాం స్వేచ్ఛాయుత పోటీగా" అన్నారు.

పార్టీకి సంబంధించినంతవరకు (పి.వి.జి.కి) పోటీగా స్వేచ్ఛ అంటే (ప్రజాస్వామ్యం అని చెప్తున్న విషయం గురించి వివరించవలసిందిగా ఒక విలేకరి శ్రీ పి.వి.జి. రాజును (ప్రశ్నించారు. "నేను ముఖ్యమంత్రితో చర్చలు జరిపేటప్పుడు ఇలా అడిగితే నేనేమి చెప్పగలను? అంటే దాని అర్థం ఏమిటి?

తాను నారాయణరెడ్డి వ్యతిరేకిని ముఖ్యమంత్రి అన్నారు నేను చెప్పలేదని శ్రీ పి.వి.జి. రాజు ఎదురు చెప్పారు.

విజయవాడలో గత ఆదివారం లోటేపై అమెరికా పరిశోధనలను తెలిపే ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. వాటి తాలూకు పుస్తక ప్రదర్శన కూడా చిత్రంలో చూడవచ్చు.

ఉస్మానియా పరీక్షా ఫలితాలు

ఎం ఎ., ఎం ఎస్‌సి , ఎం.బి ఏ.

హైదరాబాద్, జూలై 14 : ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు 1966 ఏప్రిల్, మే నెలలలో నిర్వహించిన ఎం. ఎ. (ప్రీవియస్—పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) ఎం. ఎస్‌సి. (సైకలజీయాలజీ, స్టాటిస్టిక్స్), ఎం. ఏ. (సైకలజీ—స్టాటిస్టిక్స్), ఎం. బి. ఏ. (సైకలజీ) పరీక్ష ఫలితాలు :

ఎం.ఎ. (ప్రీవియస్—పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) : 267 68 70 71 72 73 74 75 76 77 78 79 80 82 83 84 85 86 87 88 90 91 92 95 97 98 99 200 01 04 07 09 10 11.

ఎం. ఎస్‌సి. సైకలజీ (జియాలజీ) (ప్రథమశ్రేణి(యోగ్యతక్రమంలో): 385 388 396 404 400 389 401 386 395.

ద్వితీయశ్రేణి : 384 87 90 91 92 93 94 97 98 402 03 05 07 08.

406 నంబరు అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు.

ఎం. ఎస్‌సి. సైకలజీ (స్టాటిస్టిక్స్) : ద్వితీయశ్రేణి : 266 267 268

ఎం. ఏ. సైకలజీ (స్టాటిస్టిక్స్) ద్వితీయశ్రేణి : 963 967.

ఎం. బి. ఏ. సైకలజీ : (ప్రథమశ్రేణి : 17.

ద్వితీయశ్రేణి : 16 18 19.

ఎం. ఎస్‌సి. సైకలజీ (బోటనీ) ద్వితీయశ్రేణి : 335 337 341.

ఎం. ఏ. (ప్రీవియస్ (తెలుగు) 495 513 526 527 532.

ఎం. ఏ. (ప్రీవియస్ (ఉర్దూ) : 82 104 134 136 నంబర్లవారు ఉత్తీర్ణులు కాలేదు.

(84 105 నంబర్లవారి ఫలితాలు తర్వాత (ప్రకటిస్తారు.)

సైన్సులో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు

(ప్రథమశ్రేణి (యోగ్యతక్రమంలో) : 12 11 1 25 15 7 8 26 20.

ద్వితీయశ్రేణి : 2 4 5 6 9 14 16 17 18 19 22 23.

శ్రీశైలంప్రాజెక్టు మునక బాధితులకు పరిహారం

ముఖ్యమంత్రికి బాధితుల సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" (పతినిధి)

హైదరాబాద్, జూలై 14

శ్రీశైలంప్రాజెక్టు నిర్మాణంవలన నీట మునిపోయే 1 లక్ష 7 వేల ఎకరాల భూమికి, నష్టపరిహారం చెల్లించువాడుపుడే మార్కెట్ ధరను అనుసరించి ఆ పరిహారం చెల్లించాలని శ్రీశైలంప్రాజెక్టు నీటిమునక బాధితుల సంఘం (పతినిధులు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికి సమర్పించిన ఒక విజ్ఞాపనపత్రంలో ఆగస్టు 8 వ తేదీలోగా (ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలుపవల్సియుంటే, ముంపుబాధితులు (ప్రత్యక్షచర్యకు పూనుకోవలసి వస్తుందని వీరు హెచ్చరించారు.

ఆ విజ్ఞాపనపత్రంలో నీటిమునకబాధితుల సంఘం (పతినిధులు ఇలా పేర్కొన్నారు : "(శ్రీశైలంప్రాజెక్టుక్రింద నీటిమునకకు గురికాగల 93 గ్రామాలు, అందులోని 52 వేల (ప్రజలు, 1 లక్ష 7 వేల ఎకరాల భూమి తమ వేలాది (ప్రియతమ నివాసస్థలాలు వదులుకో వలసినస్థితి ఏర్పడింది.

"కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని అత్యున్నతశ్రేణికి చెందిన భూములు నీటి ముంపులో లీనమవనున్నవి. కర్నూలు కడప హైవేక్రింద పారుదలగల వేలాది ఎకరాలు, అతి సారవంతమైన కృష్ణాతీరపు భూములు, ఇప్పుడిప్పుడే కాపుకువచ్చిన వందలకొ ఎకరాల పసిరోటలు మునిగిపోతున్నవి.

"ఉన్నతశ్రేణికిచెందిన ఈ భూములకు నామమాత్రపు నష్టపరిహారం ఇవ్వడంవలన (ప్రమత్త (ప్రభుత్వ ధరసమరించు విధానమును సవరించాలి. పూర్వదుర్వివారకమగు పరిస్థితులకు గురికావల్సిన ఈ (ప్రజల అవస్థలను పట్టించడంతో మానవతాదృష్టితో గమనించి మా కనీసపు కోర్కెలను నెరవేర్చుటకు శీఘ్రమే (ప్రభుత్వం ముందడుగు వేయాలి.

లోగడ ఈ సంఘంద్వారాను, ఇతర (ప్రజా సంస్థలద్వారాను, బాధిత(ప్రజలవలనను (ప్రభుత్వానికి అందజేయబడినట్టి వినతిపత్రములకు పట్టిన దుర్గతి ఈసారి మాకు దిమాండ్సుకు పట్టిందక కూడదని (ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

విజ్ఞప్తిపత్రంలో పేర్కొన్న కొన్ని ముఖ్య కోర్కెలు :

నీటిముంపులో పోనున్నట్టి భూములకు నష్టపరిహారం చెల్లించునపుడు వేడున్న మార్కెటువిలువనుబట్టి ఇరుగుపొరుగునున్న మునగబట్టి భూముల వెలమను ఆధారంగా మునిగిపోవు భూములకు నష్టపరిహారం చెల్లించాలి.

నష్టపరిహారం చెల్లించునపుడు కృష్ణా పెన్నారు(ప్రాజెక్టు, పిడ్డేశ్వరం ప్రాజెక్టు వేటి శ్రీశైలంప్రాజెక్టు నిర్మాణ సమయలు (ప్రజలకో వ్యాప్తిచెందిన కారణంగా పరాంగా భూముల విలువలు పడిపోవునుకాబట్టి నీటినమునగబోయే (క్రయవిక్రయాదులు జరిగినవికాబట్టి వాటిని (ప్రామాణికంగా తీసుకోకూడదు. (ప్రస్తుతము ఆ యా భూములపై పట్టాహక్కు కలిగినవారలేగాక, (క్రయ మునకు తీసుకొని స్వాధీన అనుభవంగల భూకాసందులనే యజమానులుగా గుర్తించినారికి నష్టపరిహారం చెల్లించాలి.

దేవాలయములు, పసీదులు, చర్చీలు మున్నగు మతసంస్థలు, ధర్మసంస్థలకుచెందిన భూముల విస్తీర్ణమును విలువనుబట్టి, ఆ యా గ్రామాలలు పునర్నిర్మాణము అగు చోట (ప్రభుత్వ బాధ్యతపై పునర్నిర్మాణము చేయునట్టి దేవాలయములు, పసీదులు, చర్చీలు, ధర్మసంస్థలకు తగిన భూములు కేటాయించాలి. పట్టాదారులతో సమానంగా శివాయజమాబందీలోచేరినభూములపై హక్కు భుక్తములు కలిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

నీటిలో కొంత మునిగిపోయి కొంత మునగని భూములయొక్క భాగములు, వీరు తగ్గినపుడు తేలిన భూములను ఆ యా భూకాసందులు ఇస్తు (సాగు) చేసుకొనుటకు హక్కు కల్పించాలి.

(ప్రస్తుతం (ప్రదువిక్రయాదులు జరిగిన జరుగుతున్న మార్కెట్‌బట్టి మునిగిపోవునట్టి గ్రామము పరిధి సువరావాం ఏర్పరచుకొనుటకు వెళ్ళుచున్నట్టి రైతుకు, ఆ గ్రామశివారులో మునిగిపోవునట్టి, మునగక మిగిలిన భూములకు మొత్తము కలిపి నష్టపరిహారం చెల్లించాలి. ఏ రైతు భూమి అయినా తక్కువ మునిగి ఎక్కువభాగము మిగిలియుంటే రైతు కోరినట్లయితే మునగిన భూమిమాత్రం నష్టపరిహారం చెల్లించాలి. మిగతాభూమిని భూమిదుర్జమాని స్వాధీనయము చేసుకొనుటకు అధికారం కలిగియుండాలి.

కౌలుభూములపై ఆధారపడి, వ్యవసాయమే జీవనాధారముగా మెట్టుకొని జీవించుచున్న కుటుంబాలకు (ప్రతికుటుంబానికి 10 ఎకరాల మెట్ట, ఒక ఎకరం హుగానిభూమి ఉచితంగా ఇవ్వాలి.

వ్యవసాయకూలీ కుటుంబాలకు (ప్రతికుటుంబానికి కనీసం 5 ఎకరాల భూమిని ఉచితంగా ఇవ్వాలి.

పునరావాస (ప్రాంతాలలో ఇవ్వబడునట్టి క్రొత్తభూములను వ్యవసాయ యోగ్యం చేయుటకు (ప్రభుత్వం బుల్‌డోజరులు, (ట్రాక్టరులు నారుమాత్రపు కిరాయివద్దతిని ఏర్పాటు చేయాలి. అట్టి కిరాయి దీర్ఘకాలిక బుణాలద్వారా 20 సంవత్సరాలకు అగ్గువ వడ్డీరాలుగాపై పన్ను లేకుండా పనులు చేయాలి.

నీటిమునకకు గురికాగల యా గ్రామాల (ప్రజలకు మూడు మూడు సంవత్సరముల ముందు నష్టపరిహారం చెల్లించాలి. పునరావాస సౌకర్యం కల్పించాలి.

బాధితప్రజల పునరావాసము, నష్టపరిహారము ముప్పుగురావటిని పరిశీలించే (ప్రభుత్వ దృష్టిని తెచ్చి ఆదుకోవలసియుండుటకు తక్షణమే నీటిమునకకు గురికాబోవు మునకప్రాంతాల (ప్రజాప్రతినిధులు, ఉద్యోగాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిని (ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

కొండా వెంకటప్పయ్య

శతజయంత్యుత్సవ సంఘం

హైదరాబాద్, జూలై 14: శ్రీ కొండా వెంకటప్పయ్య శత జయంత్యుత్సవాల సంఘం ఈ నెల 18 వ తేదీన సాయంత్రాలు నాలుగు గంటలకు సంఘాలాలలో పురప్రముఖుల సమక్షం కార్యాలయంలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారి అధ్యక్షతన సమావేశమవుతుంది.

పశ్చిమ జర్మనీ చే సాంకేతిక సహాయం

ఈసంవత్సరంఇతోధికంగాజరుగుతుందనివార్తలు

న్యూఢిల్లీ, జూలై 14 : ఈ సంవత్సరం తాను సాంకేతిక సహాయాన్ని అధికంగా అందజేయగలనని పశ్చిమజర్మనీ భారత దేశానికి తెలియజేసింది.

పశ్చిమ జర్మనీ సహకారంతో కలకత్తాలో నిర్మించబడ్డ పాంచేరిక విద్యుత్ జనరేటింగ్ (ప్రణాళిక ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వడం నిమిత్తం ఒకటి. దీని పరిధి పాంచేరిక నిపుణుల శిక్షణలో ఒక స్థాయి నిర్వరచుటం. ఈ పథకం పరిధి పాంచేరిక నిపుణులను ఎక్కువ సంఖ్యలో తయారు చేయుటానికి వీలు కలగుతుంది.

త్వరితగతిగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశానికి పాంచేరిక నిపుణుల శిక్షణ ఎంతో అవసరం.

కలకత్తా పద్ద పిలుకాల గురించి జర్మన్ నిపుణుల బృందం, భారత (ప్రభుత్వంలో చర్చలు జరిపారు. దీని విషయమై మరి కొంత చర్చలు జరుగ నున్నవి.

పశ్చిమజర్మనీ సహకారంతో ఏర్పాటు కాబోవు రెండవ (ప్రాజెక్టు బెంగుళూరులో నిర్మించబడుతున్న పిజీ పాలిటెక్నిక్ శిక్షణా కేంద్రం. పరిశ్రమలలో కార్మికులకు యంత్రములకు బృహత్పథకాలు తయారుచేయటానికి కేంద్రం ఆర్థిక సహాయం చేస్తున్నది.

కేంద్రప్రభుత్వపు కొత్త (ప్రతిపాదనను గురించి కేంద్ర గృహనిర్మాణశాఖామంత్రి శ్రీ కన్నా రాష్ట్రప్రభుత్వాలకు లేఖలు వ్రాశారు.

పట్టణాభివృద్ధి గురించి ఒక ముఖ్య సమావేశాలు, పట్టణ కాలుష్యం లేకుండే కేంద్రం సహకారం అందించేటంలో కన్నుమిచి అయిన తమ లేఖలో పేర్కొన్నారు.

నగరాల అభివృద్ధికి బృహత్పథకాలు

రాష్ట్రాలకు పూర్తి సహాయం : కేంద్రం (ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 14 : అన్ని రకాల పగరాల అభివృద్ధికి బృహత్పథకాలు తయారు చేయుటానికై రాష్ట్రాలకు మాస్టర్‌ప్లాన్లు అర్థిక సహాయం చేయాలని కేంద్ర గృహనిర్మాణ పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ నిర్ణయించింది.

త్వరితగతిగా అభివృద్ధిచెందుతున్న రెండవ అరగతి నగరాలు, విశేషమాత్రికులకు ఆకర్షణీయమైన పట్టణాలు, విశ్వవిద్యాలయములు గల పట్టణాలు ఈ బృహత్పథకాల పథకములో చేర్చుతారు.

పథక జాతులవారు నివసించే కొన్ని (ప్రాంతాల అభివృద్ధికి బాధా కేంద్రం సహాయం చేస్తుంది.

ఇప్పటికవుడేరాష్ట్ర రాజధానులకు హోడ లేవుం పట్టణాలు, పారిశ్రామిక కేంద్రములకు బృహత్పథకాలు తయారుచేయటానికి కేంద్రం ఆర్థిక సహాయం చేస్తున్నది.

కేంద్రప్రభుత్వపు కొత్త (ప్రతిపాదనను గురించి కేంద్ర గృహనిర్మాణశాఖామంత్రి శ్రీ కన్నా రాష్ట్రప్రభుత్వాలకు లేఖలు వ్రాశారు.

పట్టణాభివృద్ధి గురించి ఒక ముఖ్య సమావేశాలు, పట్టణ కాలుష్యం లేకుండే కేంద్రం సహకారం అందించేటంలో కన్నుమిచి అయిన తమ లేఖలో పేర్కొన్నారు.

హైఫాంగ్ చమురు గిడ్డంగులపై మళ్ళీ అమెరికా దాడి

సైగాన్, జూలై 14 : అమెరికా విమానాలు నిన్న హైఫాంగ్ నగరంలోని చమురు గిడ్డంగులపైన రాకెట్ స్థావరంపైన మళ్ళీ దాడిజరిపినట్టు పేడిక్కడ (ప్రకటించబడింది.

హైఫాంగ్‌కు 16 మైళ్ల దూరంలో ఉన్న చమురు గిడ్డంగులపై 500 పౌండ్ బాంబులను అమెరికా విమానాలు వదలినందు వల్ల రెండు చమురు నౌకలు ధ్వంసమైనవి.

—:o:—

కేదారేశ్వరపేటలో పోలీసుల దాడి

విజయవాడ, జూలై 14 : ఇక్కడ కేదారేశ్వరపేటలోని శ్రీ లక్ష్మీరాజా వెంచరాజు గృహాన్ని పోలీసు అధికారులు నిన్నటి రోజు సాయంత్రం దాడి చేసి పేలుడు పదార్థాలు, నెత్తి, చమురు డబ్బాలు, పోలీసు టోపీ సెలవ్ మానె డబ్బాలు సీలు చేసినవి స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ కూడా అమెరికా దేశ (ప్రజల పాటశాలకు, మిషనరీలకు బహుకరించినవి. వీటి విలువ సుమారు రు. 5000 —

శ్రీ వెంచెం రాజాను పోలీసులు కస్టడీలోకి తీసుకువెళ్ళారు.

పట్టణ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ డి.వి.సింగరాజా, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ రషీద్ లూ దాడిని నిర్వహించారు. శ్రీ రషీద్ యింకా దర్యాప్తు చేస్తున్నారు.

నీలమట్టి గ్రామంలో కాంగ్రెసు. కమ్యూనిస్టు వర్గాల కొట్టాట

శాసన సభలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" (పతినిధి)

హైదరాబాదు, జూలై 14 : నీలమట్టి గ్రామంలో (ప్రస్తుతం పరిస్థితులు (ప్రశాంతంగా ఉన్నవనీ, పెద్దుగ పోలీసు దళం అక్కడ ఉన్నదనీ, ఇంతవరకు 15 మందిని అరెస్టు చేశారనీ, మిగతా వారిని పట్టుకొంటున్నారనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో వచ్చిన ఒక వివరణకు బదులుగా చెప్పారు.

శ్రీ టి.రామయ్య (పభృతులు కోరిన విషయానికు బదులుగా మునగాలకు ఎనిమిది మైళ్ల దూరంలో నీలమట్టి గ్రామం ఉన్నదనీ, అక్కడ కాంగ్రెసు వారికి, రామపట్టి కమ్యూనిస్టులకు విభేదాలున్నా 1964ఎన్నికలు కూడా (ప్రశాంతంగా నడిచి పోయినవనీ ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ మధ్యన ఈ విభేదాలు బయటకు వచ్చి తుపాకులు కొల్చుకొనే పరిస్థితికి వచ్చిందని వారు చెప్పారు. (కిందటేడు కల్లపాటలు ఆ గ్రామంలో కమ్యూనిస్టులకు వెళ్ళవనీ, ఈ ఏడు కాంగ్రెసు దళ్‌ముక్కకు వచ్చినవనీ, ఆయన కాంగ్రెసు అభిమానులైన గీత గార్లను మాత్రమే వాడుకొన్నారనీ, కమ్యూనిస్టు సానుభూతి ఉన్న వారిని దగ్గరకు రానివ్వలేదన్నారు.

అటీగాక కమ్యూనిస్టులు కాంగ్రెసు వారు దొంగతనాలు గిస్తున్నారని ఎక్కైజ్ శాఖవారికి ఫిర్యాదులు చేశారనీ, కమ్యూనిస్టులు దొంగ సారా తెచ్చి ఆ గ్రామంలో అమ్మి (ప్రారంభించారనీ, దానితో జేదాలు పెరిగాయన్నారు.

కమ్యూనిస్టు వర్గపుచ్, పాండురంగస్వామిగుడి ఎదురుగా పంచాయితీ బోర్డు ఆఫీసు కట్టు నిర్ణయించారనీ, స్థలం విషయం తగాదా ఉండినదనీ, దాని ఫలితంగా జూలై 2వ దొమ్మి జరిగినదన్నారు. రెండు వర్గాల వారు ఆ రాత్రి కొట్టుకోగా కాంగ్రెసు వారికి దెబ్బలు పెద్దు తగిలాయనీ మాబ్ వర్సస్ తహసీ కాల్పినందువల్ల 12 మంది కమ్యూనిస్టులకు దెబ్బ తగిలినదనీ నడిగూడెం అసువ్రతికి ఎనిమిది మందిని పోలీసులు పంపించారనీ తెలిపారు. మరునాడు కాంగ్రెసు వారు ఫిర్యాదు చేశారన్నారు.

ఇవరలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారనీ గడ్డిమేట్లు కమ్యూనిస్టులు తగులబెట్టారని ఫిర్యాదు చేయబడినదనీ వివరమైన దర్యాప్తు జరుగుతోందన్నారు.

హైదరాబాద్, జూలై 14 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఈ నెల 23 వ తేదీన హైదరాబాద్ నుంచి విమానంలో తిరువేంద్రం వెడతారు. తిరిగి ఆగస్టు ఒకటవ తేదీన ఇక్కడకు వస్తారు.

కొత్తరైల్వేమండలంలో గుంతకల్ డివిజను

కేంద్రంపై ఒత్తిడిని కొనసాగించగలమని శాసనసభలో శ్రీ రాఘవులు ప్రకటన

("ఆంధ్రపత్రిక" (పతినిధి)

హైదరాబాద్, జూలై 14 : దక్షిణ మధ్య రైల్వే మండలంలో గుంతకల్ డివిజన్ మొదలయినవాటిని కూడా చేర్చవలసి దిగా రాష్ట్ర (ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ఇకముందు కూడా ఒత్తిడి చేస్తుందని పబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రి శ్రీ టి. . రాఘవులు నిన్న శాసనసభలో తెలియజేశారు.

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, . కె. ఆదినారాయణరెడ్డి, పూల సుబ్బయ్య, డి. సీతారామయ్యగార్లు దక్షిణ మధ్యరైల్వే గుంతకల్, వాల్తేరు డివిజన్లన చేర్చాలని కోరుతూ, (ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి శ్రీ రాఘవులు జవాబిస్తూ ఈ క్రింది విధంగా చెప్పారు :

"సికింద్రాబాద్ (ప్రధాన కార్యాలయంగా ఏర్పాటయ్యే దక్షిణ మధ్యరైల్వే మండలంలో సోలాపూర్, సికింద్రాబాద్ డివిజన్లు విజయవాడ, గుంటూరు డివిజన్లు, కొలది వర్తుబాట్లతోవుంటాయని కేంద్రప్రభుత్వం, రైల్వేమంత్రిత్వ శాఖ, రాష్ట్ర (ప్రభుత్వానికి తెలియజేశాయి. నిర్వహణ సౌకర్యాలకు పరిధారం మొదలయినవాటిని సమగ్రంగా పరిశీలించిన తర్వాతనే ఈ సెక్షన్లను కొత్త మండలంలో చేర్చినట్లు వారు చెప్పారు. దక్షిణ, మధ్య రైల్వేమండలం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలోని ప్రాంతాలతో కూడివుంటుంది."

కొత్తమండలం ఏర్పాటువల్ల ఆంధ్రలో ఉద్యోగాలు, వాణిజ్యం విషయంలో ఎలాంటి కష్టనష్టాలు సంభవించకుండా చూడగలమని మంత్రి హామీనిచ్చారు.

కోరమండల్ సంస్థ ఒప్పందం

సకలులకై కేంద్రానికి లేఖ

హైదరాబాద్, జూలై 14 : విశాఖపట్నం లోని కోరమండల్ ఎరువుల కర్మాగారానికి చెందిన ఒప్పందపు నకలును సమర్పించిందా తాము కేంద్రాన్ని కోరామనీ, అది అందిన పిమ్మట శాసనసభకు సమర్పించగలమని విన్న శాసనసభలో అర్థికమంత్రి శ్రీ వెన్నారెడ్డి అన్నారు.

ఇటువంటి విషయాలలో లోకసభలో ఏవిధంగా వ్యవహరించేదన్నదికూడా తెలియజేయాలని కోరామని ఆయన అన్నారు.

ప్రధాని రాకసమయంలో తీసిన ఫొటోలు

అపహరించిన వ్యక్తి అరెస్టు : ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" (పతినిధి)

హైదరాబాద్, జూలై 14 (ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు నగరంలోని ఒక ఫొటో స్టుడియోవారు తీసిన ఫొటోలను దొంగిలించిన ఎతిరాజులు అనే వ్యక్తినుంచి వాటిని స్వాధీనం చేసుకొనేందుకు పోలీసులు కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం శాసన మండలిలో చెప్పారు.

శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు ఈ నేర (ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి ఈ విషయం వెల్లడించారు. ఇంతవరకు 4 ఫొటోలు దొరికినవని కూడా ఆయన చెప్పారు.

మిలాప్‌ఫొటోస్టుడియోయజమాని శ్రీ ఎస్. ఎ. రహీమ్ జూన్ 25 వ తేదీన ఈ విషయమై నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. క్రిమినల్ సంఖ్య 419, 420 సెక్షన్ల క్రింద పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు. కేంద్ర హోం పరిశోధన విభాగంవారు దర్యాప్తు జరిపారు. ఎతిరాజులు అనే వ్యక్తిని విచారించి మిగతా ఫొటోలను కూడా స్వాధీనం చేసుకోవడానికి (ప్రయత్నిస్తున్నారు.

ఎతిరాజులు బెంగుళూరు వాస్తవ్యుడని దర్యాప్తులో తేలింది.

దొంగతనం జరిగిన తర్వాత "ఆంధ్రపత్రిక" (ప్రచురించిన ఒక వార్తను ఉటంకిస్తూ, శ్రీ కూర్మాచార్యులు ఈ దొంగతనం వత్తిళ్ళ (ప్రకారం జరిగినట్లు కన్పిస్తోందని అన్నారు.

ఈ విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరపాలని కోరారు.

ముఖ్యమంత్రి—అదేమీ లేదండీ, ఆ వ్యక్తికి పేరు (బతుకు తెరువులేదట. అందువల్ల ఏవో డబ్బు చేసుకొందామని కక్కుర్తి పడ్డట్లు కన్పిస్తున్నది. అంతకంటే ఏమీ లేదు'.

సాటిలేని PHILIPS రేడియోలు

సొమ్ముకు తగిన రకములు

ఫిలిప్స్‌ను ఎన్నుకోండి శాశ్వతమైన ప్రతిఫలానికి

ఫిలిప్స్ రేడియోలో ఎంత దూరపు స్టేషనైనాసరే స్పష్టంగా వినిపిస్తుంది. ఫిలిప్సువారు తమ రేడియోల్లో యితరు లెవ్వరి పల్లమ ఏలుకావట్టుగా, తమ విజ్ఞానాన్ని అంతా యిమిడ్చారు. వారి రేడియోమీద పెట్టుబడిచేస్తే, సంవత్సరాలతరబడి శ్రవణానందాన్ని పొందవచ్చును—మీరుకూడ ఒక ఫిలిప్స్ రేడియో కొనండి.

మేస్ట్రో AC6SA37A/01

ఉత్కృష్టమైన వాటిలో అత్యుత్కృష్టమైనది. "కైబ్యాండ్" బ్యాండ్ స్ప్రెడింగ్, బ్యాండ్ పాస్ కంట్రోల్. కైబ్యాండ్ పొడవు శబ్దోత్పత్తి. అదిన తప్పనైన "రోర్డైన్" బ్యాటరీ.

పవర్ సెలెక్షనులు, 7 పోవర్ బాణ్యాలు, 6 పేజీ బ్యాండులు.

వెల రు. 898/-

ఎక్స్‌ట్రా మ్యాంతో వస్తే (ఇతర వస్తువుల అవసరము)

మైనర్ AC4SA47A



విశిష్టకరంగా పనిచేసే పెట్టె. ఆశ్చర్యకరంగా అనేక స్టేషనులను ఆకర్షించుకొని ఉంటుంది. అందంగా ఆంబర్ (రంగు చేయబడిన బ్యాటరీలో.

పవర్ సెలెక్షనులు; 6 పోవర్ బాణ్యాలు;

4 పేజీ బ్యాండులు.

వెల : రూ. 485/-ఎక్స్‌ట్రా మ్యాంతోవస్తే (ఇతర వస్తువుల అవసరము)

**

గంటల పంచాంగం

శ్రీ వికారినామ సం. ఆషాఢ బ: ద్వాదశి 1966 సం. జులై 15 శుక్రవారం శుక్ల ద్వాదశి: సా. 4.57, తదోపరి: రా. 5.18, పుష్యం: ప. 9.33 మొ. 10.58 వరకు: రా. 10.40 మొ, 12.12 వరకు.

1966 సం. జులై 16 శనివారం మ. త్రయోదశి: ప. 3.14, మృగశిర: సా. 4.19, వర్జ్యం: రా: 12.9 మొ. 1.39 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరింపకు
వరుణుల యప్రియమును దనవలెనంబునకగు దా
వారులకు నవి సేయుటకే
కరయుటము పరమ ధర్మపథములెల్లన్.
(పంపరామాయణము)

శ్రీ వికారినామ సం. ఆషాఢ బ॥ ద్వాదశి శుక్రవారం

శచీన్ చౌధురి కృషి ఫలితం

భారత దేశానికి ఇప్పుడు, ఇకముందు కావలసిన విదేశీ ద్రవ్యాన్ని గురించి ప్రజలకు మొదలైన బిరోపా దేశాలతో సంతనాలు జరిపి ఆర్థిక మంత్రి శ్రీ శచీన్‌చౌధురి తిరిగి రావడం తన ఆ కృషిని వివరిస్తూ ఉండడం జరుగుతూ ఉంది. ఆయన పార్లమెంటు సభ్యులతో మాట్లాడుతూ నేనూ, పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పిన విషయాలను బట్టీయేమి ఈ సంవత్సరం అవసరాలకు విదేశాలవలన అసలుగా ఋణదాతల బృందంలోని రాజ్యాల వలన దాదాపు 88 కోట్ల డాలర్ల జాతీ ఋణాలు పుష్కలమవ్వనని విదితం అవుతున్నది. అయితే 4 వ ప్రణాళికకు ఈ రాజ్యాలు ఎంతగా సహాయం చేసేది ఇంకా తేలలేదు. 4 వ ప్రణాళిక స్వరూపం తేలితేనేగాని అది తేలదు. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రే చెప్పారు.

ఇప్పుడు ఈ డబ్బువచ్చడానికి కూడా భారత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన ఆర్థిక సంస్కరణలను చేయవలసి వచ్చింది. దానిలో రూపాయి విలువ తగ్గింపు ముఖ్యమైంది అయితే ఆర్థిక మంత్రి చెబుతున్నదాన్ని బట్టి ఇది ఇప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థను దక్కచెట్టడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యలలో మొదటిది. దేశ ఆర్థిక స్థితి చక్కబడాలన్నా, విదేశాల వలన మనకు అవసరమైన సహాయం లభ్యం కావాలన్నా మన ఆర్థిక పరిస్థితిని ఇంకా చక్కజెట్టుకోవలసి ఉంది

ఇప్పుడు అమెరికా మొదలైన దేశాలను మనం విడి ఋణాలను అధికంగా ఇవ్వవలసిందిగా కోరుతున్నాము వారు కూడా అందుకు అంగీకరిస్తున్నారు. అయితే ఇప్పటి ఈ డబ్బు ఇట్లా లభ్యం అవుతున్నది. కదా అని సంతోషించి లాభంలేదు ఈ ధనం సద్వినియోగం కాని పక్షంలో దాని ప్రయోజనం విఫలం కావడమే కాక, ఋణ భారం అధికం అయిపోతుంది. పైకి ఇది తాత్కాలికమైనలవసరాలను తట్టుకోడానికి అవసరమైన విదేశీ ద్రవ్య సహాయంగా గోచరం అవుతున్నప్పటికిన్నీ, ఋణభారం దృష్ట్యా మాత్రమే, అందులో ఈ తాత్కాలికత్వం మిళ్ళ లని తేలుతుంది అందు చేతనే టాటావంటి ప్రసిద్ధ పారిశ్రామిక వేత్తలు ఈ విడి ఋణాల మొత్తాన్ని కూడా మన అవసరాల మేరకు సాధ్యమైనంత వరకు కనీసస్థితిలో ఉంచాలని సూచిస్తున్నారు.

ఇప్పుడు ఈ సంవత్సరానికి అవసరమైన సహాయం విషయం దాదాపుగా తేలిపోతే భావించవలసిఉంది ఇందుకు ఒక్క ఆర్థిక మంత్రినేగాక, ఈ విషయంలో కృషిజరిపిన్న ప్రణవంద బ్యాంకును కూడా అభినందించవలసి ఉంది. అయితే ఇక్కడి ఒక విషయం ఉంది ఇప్పుడు మనకు ఈ సహాయాన్ని సమకూరుస్తున్న ఏ దేశమున్నూ పూర్వం ఇస్తూ వచ్చిన దానికంటే అధికంగా ఏమీ ఇవడం లేదు జపానీవంటి దేశం తటస్థపడాయిస్తున్నది ఆర్థిక మంత్రి ఒక్కసారి జపాన్ వెళ్లి సంగతి సందర్భాలను మాట్లాడివస్తే బాగుంటుంది చేసిన అప్పులు తీర్చే స్తోమతు మనకు సన్నగిల్లుతున్నట్లు ఒక్క జపాన్ కాక ఇంకా మరికొన్ని దేశాలు కూడా భావిస్తున్నట్లుతోస్తుంది. కొంతకాలం క్రిందట ఎస్టిమేజర్ ఆర్థిక మంత్రి, భారత దేశానికి తిలదిమ్మెత్తే వైద్యం అవసరమని అని ఉన్నారు. అయితే దేశాలలో మన ఆర్థిక యాజమాన్యాన్ని గురించి ఇటువంటి అభిప్రాయం కలిగిందంటే, అందుకు మనం ఒకరిని అని లాభం లేదు ప్రణాళిక తరువాత ప్రణాళిక చేసినప్పుడల్లా వ్యవసాయరంగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెబుతూ ఉండటమేకాని, ఆ రంగంలో సాధించవలసినంతటి అభివృద్ధి సాధించలేకపోతూ కుటిల పడటం జరుగుతూఉంది. తక్కిన రంగాల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ద్రవ్యాధారాలు సరిపోనప్పుడల్లా లోటు దారిగా ద్రవ్య విధానాన్ని అనుసరించి ధనాన్ని అధికం చేయటం తప్ప ఇంకేమీ జరుగుతున్న పని కనిపించడం లేదు. పన్నుల భారం ఎప్పటికప్పుడు అధికం చేయబడుతూ వస్తున్నది. ఇవి అన్నీ కూడా దేశ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తూ కంట్రోల్లు నిధించవలసిన పరిస్థితిని కల్పన జేస్తున్నవి.

ఇందుకు ప్రధానమైన కారణం మన ప్రణాళిక పద్ధతిలోనే ఉంది ఇప్పటి లక్ష్యాలు అవసరాలు ముందు మందింపు అవుతాయి ఆ తర్వాత ద్రవ్యాధారాల సంగతి మనాయకుడిం జరుగుతున్నది అప్పుడు చేతికి లభించే ద్రవ్యాధారాలకు, అవసరమైన ద్రవ్యాధారాలకు పొంతన అందడం లేదు ఇప్పటి ఈ పద్ధతిలో ఉన్న దోషం అంతా ఉంది ఇంతవరకు మన ఆర్థిక స్థితిని దెబ్బతీస్తూ వచ్చింది కూడా ఇదే ఇది పట్టి ఆర్థిక క్షీరసాగరంగా తయారై దొరుకుంది మన ఆలోచనలు తల క్రిందకు, కాళ్లు పైకిగా సాగుతున్నది. ఇప్పుడు ఈ స్థితిని చక్కజెట్టుకోవలి కాళ్లనుసేల మీద నిలిపి ఆలోచించాలి. రూపాయి విలువ తగ్గింపులో ఈ వాస్తవికతను ప్రభుత్వం గుర్తించిన ఆ లక్షణం కనిపిస్తున్నది. ఇది చాలదు; ఇంకా జరగవలసిన పనులు కొన్ని ఉన్నాయి. ప్రణాళికలను కుదిమట్టం చేసుకోవడం, పన్నులు తగ్గించి వస్తూత్పత్తికి ప్రోత్సాహం కల్పించడం, ధరలు పెరగకుండా చూచుకోవడం — ఒక్క మాటలో రూపాయి విలువ తగ్గింపు అనంతరం — ఆ తగ్గింపు వలన కారణమైన కారణాన్ని బట్టి చెయ్యవలసిన పనులను అన్నింటినీ చేయడం అవసరమై గోచరిస్తున్నది.

సెప్టెంబర్ లో ఆంధ్ర ప్రదేశ్ బంద్ ఉద్యమం

మితవాద కమ్యూనిస్టు పార్టీచే నిర్వహణ: పిల్లలమరి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జులై 14:

ధరల పెరుగుదలకు నిరసన వ్యక్తం చేయడానికిగాను మితవాద కమ్యూనిస్టుపార్టి రాష్ట్రంలోని ఇతర ప్రజాసమూహాలతో కలసి, సెప్టెంబర్‌లో ఆంధ్రప్రదేశ్ బంద్ నిర్వహించడానికి సంకల్పించిందని, రాష్ట్ర శాసన సభ ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడిక్కడ ప్రకటించారు.

దూపాయి మారకం విలువ తగ్గింపు, ద్రవ్యోల్బణం వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోయి, వాటిని నిరోధించడానికి ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకోడానికి నిరాకరించిందని, ప్రభుత్వం ప్రజలకు కలుగజేసిన కష్టాలకు సమాధానంగానే తమ పార్టీ బంద్ ఉద్యమాన్ని నిర్వహిస్తుందని శ్రీ పిల్లలమర్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

తమ జీవన ప్రమాణాలపై ఇంకెట్టి భారం పడినా కష్ట జీవులైన ప్రజలు పడి ఉండరని ప్రతిపక్ష నాయకుడు అన్నారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితి కొనసాగినా లేక, పరిస్థి క్షీణించినా, తమ పార్టీ ముఖ్యమంత్రి పెద్దిరెడ్డి చేసినప్పటికీ, ఆంధ్ర బంద్‌ను పటిష్టంగా నిర్వహించ గలదని, శ్రీ పిల్లలమర్రి చెప్పారు.

ఇతర ప్రతిపక్షాల సహకారంతో బంద్ ఉద్యమం నిర్వహిస్తామని, శ్రీ పిల్లలమర్రి చెప్పారు. వారి సహకారం లభించ గలదని ఆశాభావం వ్యక్త పరిచారు.

రూపాయి విలువ తగ్గింపు, ద్రవ్యోల్బణం వల్ల కలిగే తీవ్ర పరిణామాలను ప్రభుత్వం మరచి పోతున్నదని శ్రీ పిల్లలమర్రి చెప్పారు. ప్రజలకు ఉపశమనం కలుగజేసేందుకు టాక్సు, చిల్లర వాణిజ్య దురాణాలు ఏర్పాటు చేయడానికి ఎట్టి చర్యలు గైకొనలేదని ఆయన ఆరోపించారు.

కొన్ని వర్గాలకు ప్రతిపక్ష నాయకుడు సహకారమిస్తూ పార్టీపరమైన ఎన్నికలలో సమైక్యత కావాలనే ఆకాంక్ష అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలలో కలదని అన్నారు. మితవాద కమ్యూనిస్టు పార్టీ పట్ల అతివాదుల వైఖరిలో నిర్దిష్టమైన మార్పు ఉందని, కాంగ్రెసును వోడించేందుకుగాను, కమ్యూనిస్టు ఉద్యమానికి చెందిన ఈ రెండు పార్టీల ఎన్నికల సర్దుబాట్లు చేసుకోగలవని శ్రీ పిల్లలమర్రి ఆశాభావం వెలిబుచ్చారు.

బంద్ ఉద్యమం నిర్వహిస్తే నిర్బంధ తీవ్ర పరిణామాలు గురించి శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన హెచ్చరికను గురించి శ్రీ పిల్లలమర్రి ప్రస్తావించి ఇటువంటి హెచ్చరికలవి తమ పార్టీ భారత దేశంలో చేయబడని చెప్పారు.

ఆకాశవాణి కేంద్రంవారి నిత్యవార్త ప్రకటనప్పుడు ధర పరుకు మార్కెట్ ధరలకు ఎట్టి సంబంధ లేదని శ్రీ పిల్లలమర్రి నిమర్శించారు. అప్పుడు ధరల ప్రకటన చేయడం ప్రజలను పెడదారి పట్టించడమేనని ఆయన అన్నారు. ఈ ధర పరక వార్తలను రేడియో కేంద్రానికి పంపే మార్కెటింగ్ డైరెక్టర్‌కు, మార్కెట్‌లో ఉన్న వాటి కంటె తక్కువ ధరలను తెలియ జెయ్య వలసిందిగా పలహాలువ్వడం సాధ్యమేనని శ్రీ పిల్లలమర్రి విశదీకరించారు.

మార్కెట్‌లో లభించే కొన్ని వస్తువుల ధరలను ఆయన పేర్కొని, వాటికి రేడియో ధరలకు వ్యత్యాసం ఉందని అన్నారు.

అంబర్ పేటలో బాల్వాడి కేంద్రం

హైదరాబాదు, జూలై 14 : పేదల పోలీస్ సంక్షేమ కేంద్రాల్లో పని చేసే మహిళల పిల్లల సౌకర్యార్థం అంబర్‌పేట పోలీస్ క్వార్టర్స్‌లో నిన్న బాల్వాడి"కి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సతీమణి శ్రీమతి నందిఖూర్ ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసుకుటుంబాలకు సంక్షేమ సంఘం వారు అంబర్‌పేటలో కుట్టుపని కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో ఇంత వరకు 60 మందికి పైగా శిక్షణ పొందారు. గత 6 నెలలుగా మహిళలు, పోలీసులకు, హోంగార్డులకు ప్రత్యేక దుస్తులు కుడుతున్నారు.

కవర్లు తయారు చేసే కేంద్రంలో, పోలీసు కుటుంబాలకు చెందిన 50 మంది మహిళలు పని చేస్తున్నారు. వీరి సగటు ఆదాయ రోజుకు రూపాయి 25 పైసలు ఉన్నది.

ఈ సంఘం వారు పోలీసుల కుటుంబాలకు చెందిన బాలురకు ఒక పాఠశాల, వసతి గృహం కూడా నిర్వహిస్తున్నారు. అందులో పోలీస్ కుటుంబాలకు చెందిన అనాథ బాలురకు ఉచిత విద్య, భోజన, వసతి సౌకర్యాలు కలుగజేశారు.

భారత్ - రష్యాల మైత్రి

(1 వ పేజీ తరువాయి)

ప్రగతిని పొందే దేశాల అభివృద్ధికి, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకై సాగే ఉద్యమాలకు అండ వడుతున్నదని చెప్పారు.

"ముఖ్యంగా అభివృద్ధిపొందుతున్న దేశాలపై "ఆర్థిక సహాయం" పేరిట, యీ ఒత్తిడి లేబడుతున్నది. సాధారణంగా యీ సహాయం ఒక దేశంయొక్క ప్రజలయొక్క ఆదర్శానికి అభిమతానికి, రాజకీయ ఒత్తిడిగా పరిణమించకుండా వుండటం ముఖ్యమని శ్రీ కోసిగిన్ పేర్కొన్నారు.

భారత్‌కు రష్యా ఆర్థిక సాంకేతిక సహాయాలను కొనసాగించగలదని యీ మైత్రీసభలో సోవియట్ ప్రధాని హామీయిచ్చారు.

విస్తృతమైన ఆర్థికసహకారాలు ఉభయ తారకంగా వుంటాయని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీమతి ఇందిరాగాంధి వియత్నాం సమస్యను గురించి ఇలా ఉద్ఘాటించారు.

"ఈ విషయంలో నిర్మాణాత్మకమైన పద్ధతి యేమిటీ అంటే, దీనికో ప్రమేయంగల అన్ని పక్షాలూ—అన్నిటికన్నా అన్న మాటనొక్కి చెబుతున్నాను—సంప్రదింపులకు సన్నద్ధమవ్వాలి. ఈ సంప్రదింపులు 1954 జెనీవా సభ ఒప్పందం తీరులో జరగాలి.

"ఇది ఇలా వుండగా, వియత్నాంలో జరుగుతున్న బాంబుల దాడులు నిలుపుదలచేయబడాలి. అన్ని రకాల పోరాటాలు విరమింపజేయాలి. అన్ని రకాల విదేశీ సైన్యాలను సైనిక సిబ్బందిని ఉపసంహరించుకోవాలి."

తన మాటలన్నీ నేడు కొత్తగా చెప్తున్నవేమీలేవని ఆమె అన్నారు.

"అతి సాధారణమైన ప్రాతిపదిక సూత్రాలను అంగీకరించి, యుద్ధ విస్తరణను, వినాశనాన్ని ఆపుచేయడమే మన ముందున్న లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు.

ఆమె ఇటీవల కేంద్ర మంత్రులు రష్యాలో జరిపిన ఫలప్రదమైన చర్చలను ప్రస్తావించి బొకారో కర్మాగారం మొక్క ప్రాముఖ్యతను వివరించారు. "ఇది భారత రష్యాల మైత్రి కొక ప్రకాశవంతమైన చిహ్నమై నిలకొనగలదని" ఆమె ఆశించారు.

భారత రష్యాల మైత్రి "సహకార స్నేహాల కొక 'నమూనా'గా శ్రీ కోసిగిన్ అభివర్ణించారు.

శ్రీ కోసిగిన్ భారత్‌కు అంతర్జాతీయ హోదాను అధిక్యతను ఇచ్చిన అలీన విధానాన్ని ఈ సందర్భంలో కొనియాడారు.

భారత్-పాక్ సంబంధాలు

భారత పాకిస్తాన్ సంబంధాలను శ్రీ కోసిగిన్ ప్రస్తావించారు. ఈ రెండు దేశాలు తమ మధ్యగల సంబంధాలను వెలువరచ వోక్యం లేకుండా నిర్మాణాటు చేసుకోవాలని అన్నారు.

గృహనిర్మాణ మండలి చట్టం సవరణ బిల్లు

శాసన సభలో ప్రతిపాదన

హైదరాబాదు, జూలై 14 : గృహ నిర్మాణ మండలి చట్టం కింద భూములు స్వాధీనం చేసుకొన్నప్పుడు చెల్లించే నష్ట పరిహారం నిబంధన భూమి స్వాధీనం చట్టం నిబంధనలకు అనుగుణంగా చేసేందుకు వీలుగా, గృహ నిర్మాణ మండలి చట్టంలోని నిబంధనలు సవరించే బిల్లును నిన్న రాష్ట్ర శాసన సభలో ప్రతిపాదించారు.

హైదరాబాద్ నగరంలోని నియోజక వర్గాల నుంచి ఎన్నికైన పార్లమెంటు శాసన సభ్యులు, నగర పాలక సంఘంలో గౌరవ సభ్యులుగా ఉండేందుకు, హైదరాబాద్ నగర పాలక సంఘం చట్టాన్ని సవరించే మరో బిల్లును కూడా శాసన సభలో ప్రవేశ పెట్టారు.

చట్టం ప్రకారం నగర పాలక సంస్థకు ప్రభుత్వం అప్పజెప్పిన విధుల నిర్వహణలో ఆ సంస్థ విఫలమైనా, లేదా అధికారాన్ని దుర్వినియోగ పరచినా నగరపాలక సంస్థను రద్దు చేయడానికి కూడా ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారం కల్పిస్తున్నది

—:o:—

పంజాబ్ ఆస్తి పాస్తుల విభజన

శ్రీ దహేజియా అధ్యక్షతన సంఘం ఏర్పాటు

చండీఘర్, జులై 14: పంజాబ్‌రాష్ట్రం ఆస్తిపాస్తులను కొత్త రాష్ట్రాలైన పంజాబీ సుబా, హరియానా, విస్తృత హిమాచల ప్రదేశ్‌లకు పంపిణీ చేయడంకోసం శ్రీ వి. టి. దహేజియా అధ్యక్షతన ఏడుగురి సభ్యులతో రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర్ నేడొక సంఘాన్ని నియమించారు.

కృష్ణా-గోదావరి జలాల పంపిణీ

ముందు చీఫ్ ఇంజనీర్ల సమావేశం జరగాలి

ఆ తర్వాత ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం కావాలని శ్రీ ఫక్రుద్దీన్ ప్రకటన

మద్రాసు, జులై 14 కృష్ణాగోదావరి నదీ జలాల పంపిణీ విషయమై అందుకు సంబంధించిన రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్ల మొదట సమావేశం కావాలని ఆ తర్వాత ఆగస్టు మొదటి వారంలోనో రెండవ వారంలోనో రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఢిల్లీలో సమావేశం కావాలని నాకు అభిప్రాయం కలుతున్నానని కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ అహ్మద్ నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు.

జల విద్యుచ్ఛక్తిపై అధారపడడంలోనే ధర్మల్ విద్యుచ్ఛక్తిని అధికం చేయాలని ఆయన అన్నారు. రేపటలో 50 మెగావాట్ల ధర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి అనుమతి అధికరించినట్లు ఆయన చెప్పారు.

వాల్నద ప్రణాళికలో దేశంలో దాదాపు 220 లక్షల కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవలసి వున్నదన్నారు. మూడవ ప్రణాళికాంతానికి 120 లక్షల కిలోవాట్లు ఉత్పత్తి అయినదన్నారు.

న్యూయార్క్‌లో వడదెబ్బ: 1000 మంది మృతి

న్యూయార్క్, జులై 14:

అమెరికాలో రాకీ పర్వతాలకు తూర్పు ప్రాంతంలో ఎండ వేడిమి ఉధృతంగా వున్నదని గత రెండు వారాలలో ఒక్క న్యూయార్క్ నగరంలోనే వడదెబ్బ తగిలి వెయ్యి మందికి పైగా మరణించారని అధికార వర్గాలవారు నేడు తెలియజేశారు.

గత వారంలో వడదెబ్బవల్ల 650 మంది న్యూయార్కులో మరణించారని యీ వారంలో ఆ సంఖ్య వెయ్యికి చేరిందని వీరు తెలిపారు.

న్యూయార్క్ నగరం ఈ ఏడాది జులైలో సంభవించినంతగా వడదెబ్బకు మున్నెన్నడూ గురికాలేదు నిన్న ఇక్కడి గరిష్ఠ ఉష్ణోగ్రత 101 ఫారిన్‌హీట్ డిగ్రీలు.

మండలిలో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, జులై 14: రాష్ట్ర శాసన మండలికి కొత్తగా ఎన్నికైన శ్రీయుతులు నూమిడిపూడి ఆనందం, వి. పి. రాఘవాచారి, జి. ముత్యారెడ్డి, టి. సాగరజన్యం, పి. రామారావు, గార్లపాటి చేత మండలి అధ్యక్షుడు శ్రీ గొటి పాటి బ్రహ్మయ్య నేడు ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ ఆనందం తెలంగాణా ఎట్టభద్రుల నియోజకవర్గంనుంచి, శ్రీ రాఘవాచారి, శ్రీ ముత్యారెడ్డి, తెలంగాణా టూర్పు పట్టభద్రుల నియోజకవర్గాలనుంచి, శ్రీ పాండ్య జన్యం, శ్రీ రామారావు హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు.

కంచికచర్ల అగ్నిప్రమాదాలు గ్రామస్థులే కారణం

న్యాయవిచారణ సమాప్తం

విజయవాడ, జులై 14 గత రెండు సంవత్సరాలు (జులై ,) కంచకచర్లలో అగ్ని ప్రమాదాలు [illegible] పరిశీలించి అక్కడి న్యాయ విచారణ జరిపి అగ్ని ప్రమాదాల పూర్వ విచారణ కమిషన్ శ్రీ సి. జగన్నాథాచార్యులు నేడు ఇక్కడి న్యాయ విచారణ పూర్తి ప్రారంభించారు.

కంచకచర్ల న్యాయ విచారణ పూర్తి చేశామని, విజయవాడలో 17 వ తారీఖువరకు విచారణ సాగింది గుంటూరులో 18 వ తారీఖునుండి మళ్ళీ విచారణ సాగిస్తామని కమిషన్ న్యాయమూర్తి శ్రీ జగన్నాథాచార్యులు ఆంధ్ర పత్రిక ప్రతినిధికి తెలియచేశారు.

కంచకచర్లలో మే నెల 20, 21, 22 తారీఖులలో జరిగిన అగ్ని ప్రమాదాలన్ని గ్రామంలో 80 నేల దుట్టం అయింది. గ్రామ కక్షం మూలంగా గ్రామంలోని వారే ఇండ్లకు నిప్పు పెట్టారని ఒకవర్గంవారు తమ సాక్ష్యంలో చెప్పారు.

రెండురోజులు జరిగిన ఈ విచారణలో మొత్తం 30 మంది సాక్ష్యులు విచారించబడ్డారు. మొదటిరోజున 10 మంది, రెండవ రోజున 20 మంది విచారింపబడ్డారు.

మే 20వ తారీఖున సాగా చిన వరసింహారావు ఇంట్లో నిప్పు అంటుకొని ఆయన ఇంటిని, పశువుల పాకను దగ్ధం చేసింది.

21 వ తేదిన రెండవ వ్యక్తియం కపిలాయి వ్యవసాయదారు పూరిపాక (పెండాల) నిప్పు అంటుకొని అనేకఇండ్లు పొగాకు బారన్లు కాలిపోయి చాలా నష్టం జరిగింది.

ట్రైమ్లిన్ విముఖత

(1 వ పేజీ తరువాయి)

తున్నది. ఆమె ముమ్మారు గత రెండు రోజుల లోపు జరిపిన దర్యలు, హనోయి కోటలున్న పూర్తి సైన్యాల ఉపసంహరణపై రష్యా పట్టుతున్న వర్గాలకేపోయి యని అంటున్నారు. హనోయి,చర్చలకుముందు అమెరికా సైన్యాలు ఉపసంహరించవ బడాలని అంటున్నది. దానికి రష్యా పూర్తిమద్దతు వున్నది.

దేవాదాయ బిల్లుపై మండలిలో చర్చ

ధర్మకర్తలని మక పద్ధతిపై నిశిత విమర్శ

హైదరాబాద్, జులై 14 : హిందూమత దేవాదాయ ధర్మాదాయ, మతాదాయ సంస్థల బిల్లు శాసనసభ ఆమోదించినదని, రాష్ట్ర న్యాయ, ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నిన్న శాసనమండలిలో పేర్కొన్నారు.

బిల్లులోని ముఖ్యాంశాలను ఆయన వివరిస్తూ అర్చకుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి మొదటిసారిగా చిత్తశుద్ధితో కృషి జరిగిందని చెప్పారు. హిందూమత ప్రచారానికి గానూ ప్రభుత్వం దేవాలయాలనుండి లక్ష రూపాయలు కేటాయించబడినదని, శ్రీ నరసింహారావు వివరించారు.

మతవర్గాలు,ఆచారాలుదేవాలయాలపునరుద్ధరణ మొదలైన అంశాలపై రాష్ట్రప్రభుత్వానికి సలహాలిచ్చేందుకు, రాష్ట్రంలో మత సలహామండలి ఏర్పాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తున్నదని, మంత్రి చెప్పారు.

శ్రీ ఎన్.టి.పి.వి. కూర్మాచార్యులుబిల్లుపై చర్చను ప్రారంభిస్తూ దేవాలయపరిపాలనకుసంబంధించినసమస్యలుగుర్తించకుండాబిల్లులో ప్రస్తావించబడలేదన్నారు. ధర్మకర్తలు సాధారణంగా అధికార వర్గంనుంచి నియమింపబడుతున్నారని ఇతరులను నిర్లక్ష్యంచేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వోద్యోగులకు విశిష్టాధికారాలను సంక్రమింపజేస్తున్నందుకు శ్రీ కూర్మాచార్యులు నిశితంగా విమర్శించారు. ధర్మకర్తలను ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకోవాలని ఆయన సూచించారు.

జేబులు కొట్టే పోలీసు!

టోక్యో, జులై 13 జపాను రైల్వే పోలీసు ఉద్యోగి ఒకరు, తను డ్యూటీపై ప్రయాణించే రైళ్ళలో జేబు దొంగతనం అనే వృత్తిగా అవలంబించిన విషయం ఇటీవల బహిర్గతం అయినట్టు జపాన్ వార్తా సంస్థ క్యోడో తెలియచేసింది.

పశ్చిమ జపాన్‌లోని హోయిటా నగర పోలీసు సంస్థలోని జెన్సు పోలీసు స్టేషనులో ఈ నెల 8 వ తేదీన ఇదివరకే పోలీసులు జరెస్టు చేసినప్పుడు ఈ విషయం బయటపడింది.

ఈ అరి మానవ విధమైన నేరం సాగించింది 30 సంవత్సరాల యువకుడు అదాచి అనే పోలీసు.

రైల్వే సర్వజనాధికారులచే బర్తరఫ్ అయిన కొన్ని గంటలకు ఈ అరెస్టు జరిగిందని నేరం బయటపడింది, పోలీసు స్టేషను ద్వారా వెల్లడయింది.

జూన్ 29 వ తేదిన ఒక ఎక్స్‌ప్రెస్ రైలులో 11,020 యెన్లు ఉన్న ఒక పర్సు కొట్టేయడానికి ప్రయత్నిస్తూండగా, అతని మీద ఉద్యోగులు అతన్ని పట్టివేసి నట్టు మాత్రం రైల్వే అధికారులు వెల్లడించారు.

మోటారులు దొంగిలించండి, పాకెట్, కొకూరా స్టేషనుల నుంచి ఈ దొంగతనం చేసినట్టు చెప్పుడంగానే పిల్లుబడటంవలన తన నేరం ఒప్పుకొన్నట్టు, రైల్వే అధికారులు తెలియచేశారు.

టోక్యో, జులై 14 : కమ్యూనిస్టు చైనాపై పత్తిడి తేవడానికి అమెరికా, రష్యాలు సంయుక్తంగా కృషిచేస్తున్నవని చైనా నిదేశాంగ మంత్రి చెన్‌యీ నిన్న పెకింగ్‌లో ప్రకటించారు.

* * దినఫలం * *

మాతృదివ్యమహాలక్ష్మి: జూలై 15 శుక్రవారం— సాయంత్రం గం. 4.57 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 16 శనివారం మధ్యాహ్నం గం. 3.14 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. సాయంత్రం గం 4.19 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

ప్రయాణాలకు: జూలై 15 శుక్రవారం— సాయంత్రం గం. 4.57 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. సాయంత్రం గం 5.18 వరకు నక్షత్రం సామ్యం. (మిత్రయోగం మంచిది) తరువాత మంచిది. (మాహేంద్రయోగం మంచిది) 16—శనివారం మధ్యాహ్నం గం. 3.14 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. సాయంత్రం గం. 4.19 వరకు నక్షత్రం మంచిది. (వజ్రయోగం మంచిది కాదు.) తరువాత మంచిది కాదు. (ముద్గరయోగం మంచిది కాదు.) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: జూలై 15 — ఈ వత్సరం మీ జీవితంలో ముఖ్యమైనదికాగలదు. వృత్తి వ్యాపారాల్లో యిదివరకు మీరుసాధ్యం కానుకొన్న వ్యవహారాలు కూడా యిప్పుడు సానుకూలపడగలవు. అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాప్తులవుతారు. బాగా ఉంటాయి. డబ్బు యిచ్చిపుచ్చుకోవడాల్లో చికాకులు వస్తాయి. ఉద్యోగంలో దుర్గుణస్థానంకోసం చేసే ప్రయత్నాలు ప్రత్యుపకారంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అనుకూల పరిస్థితులు నిర్మితమవుతాయి. విద్యార్థుల నుంచి మార్కులతో కృతార్థులు కావలెను.

15-7-1966 శుక్రవారం

[శ సం. 1888 ఆషాఢమాసం 23]

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. ఆర్థికవ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధు మిత్రులను కలుసుకుంటారు. అర్థాని పక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృషభం

వ్యాపార సన్నివేశాలు ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలద్వారా కార్యసాధన చేయగలరు సాంఘిక వ్యవహారాల్లో ప్రముఖపాత్రత వహించగలరు. రోహిణి నక్షత్ర జాతకుల మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఈ దినం కూడా బాగా ఉండదు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాములు నిర్ణయానికి వదలివేయడం మంచిది. అధిక వ్యయం జరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి. పునర్వసూ నక్షత్ర జాతకుల మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు రేపటికి పూర్తి చేయడం మంచిది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సాహసంతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. లక్ష్మీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

మీకు ముప్పొందు లాభించగల వ్యవహారాల్లో చొరవ చూపించవలసిన సమయం. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. మఘానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కన్య

వృత్తిలో సాటివారి పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. ఆర్థికవ్యవహారాలు బాగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. దాసి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

తుల

వృత్తివ్యాపారాల్లో ప్రయాస మీది ప్రయ

* * చలనచిత్ర వార్తలు * *

ధరపూజ

విజయపాలధి ప్రొడక్షన్స్‌వారి "పిలవూజ" అనబడు చిత్రం ఇంతవరకు అయిదు రీళ్ళు పూర్తయింది. కాంతారావు, పద్మశ్రీ నాగయ్య, పిలుపూర్తి, బాలయ్య, గోపాలకృష్ణ, రేలంగి, అల్లుకృష్ణ, రేలంగి, కాంతమ్మ, వాసంతి, జి. వరలక్ష్మి, వాణిశ్రీ, విజయశ్రీ మొదలయిన వారు నటిస్తున్న ఈ చిత్రానికి పీఎంవారి సంభాషణలు వ్రాశారు. గీతాలు : దాశరథి, ఆరుద్ర, కొసరాజు, పీఎంవారి, సంగీతం ఘంటసాల వృత్యాలు వెంపటి చినసత్యం, జయరాం, కళ: కె.వి.ఎస్.చిన్. మూర్తి, కెమెరా: కె. సత్యన్నారాయణ, ఎడిటింగ్ భక్త, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కె. లక్ష్మీనారాయణ సహకారదర్శకులు : రవికృష్ణ, జగన్నాథం, దర్శకత్వం : అమంచర్ల, శేషగిరిరావు, నిర్మాత : పాలంకి వేణుగోపాలు చౌధరి. రికార్డు చేసిన గీతాల్లో రెండు—ఒకటి కాంచనమేడ, మరొకటి కాంతారావు కాంచనలపై వా చిత్రీకరణ జరిపారు.

ఇందిరారమణ పిక్చర్స్

ఇందిరారమణ పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న తొలి జానపదచిత్రంలో గుమ్మడి, శోభన్‌బాబు, కృష్ణకుమారి, రమణారెడ్డి, ముక్కామల, పద్మనారాయణ, బాలకృష్ణ, రాజబాబు, జి. వరలక్ష్మి, రాజశ్రీ, పద్మ, వి.జి.శ్రీ నటిస్తున్నారు. ఇంతవరకు పదకొండు రీళ్ల చిత్రం తయారయింది. రచన: జి. కృష్ణమూర్తి, బి.వి. గీతాలు : సి. నారాయణరెడ్డి, శ్రీశ్రీ, జి.కె. మూర్తి, సంగీతం: కోదండపాణి, నృత్యాలు : పిస్కి, సంపత్, చోప్రా, కళ : నాగరాజన్, కెమెరా : కన్నప్ప, దర్శకత్వం : జి. విశ్వనాథం, నిర్మాత : టి.సి. సుబ్బన్న.

కె. బి యస్.

కె.బి.ఎస్. వారు ఒకవక్కని సాంఘికచిత్రం నిర్మించే సన్నాహాలలో ఉన్నారు. ప్రస్తుతం స్క్రిప్టు పని జరుగుతున్నది. రచన : [illegible] పూడి [illegible] కొటగిరి, సంగీతం: [illegible] మహదేవన్, దర్శకత్వం : కె. విశ్వనాథ్, [illegible] నిర్మాత : శ్రీ డి.బి. నారాయణ.

హంతకులొస్తున్నారు జాగ్రత్త

పిఎస్.ఆర్ పిక్చర్సువారి "హంతకులొస్తున్నారు జాగ్రత్త! చిత్ర నిర్మాణం పూర్తి కావచ్చింది. ప్రస్తుతం పాచ్‌వర్క్ జరుగుతున్నది. అంజలీదేవి, గుమ్మడి, రామకృష్ణ, శుంఠ, పద్మనాభం, రావికొండలరావు, ప్రభాకరరెడ్డి, బాలకృష్ణ, గీతాంజలి, ఉదయకుమార్, హనీ, త్యాగరాజు మొదలయినవారు నటిస్తున్న ఈ చిత్రానికి టి.పి. మహారథి సంభాషణలు వ్రాశారు. గీతాలు : సి. నారాయణరెడ్డి, సంగీతం : విజయరాఘవులు, హరి [illegible]

హిందీచిత్రం 'ప్యార్‌కియూజా'లో రాజశ్రీ, కిల్లన, శశికపూర్

సీతారామాంజనేయ పిక్చర్స్

సంగీతలక్ష్మి

జానకీశ్వరరావు సంగీతం చేసిన 'సంగీత లక్ష్మి' చిత్రంలో శాస్త్రీయంగా తపిపాటలుంటాయనుకోడం సహజం. వుండటమూ సహజమే. రాధ అనే సంపన్న కుటుంబపు పెద్ద మేనమామ అనే పేద సంగీత విద్వాంసుని తమూరాని, వాని ధనాన్ని ధిక్కరించి చేసుకుంటుంది. వాళ్ళ కడుపునొకాయ కాస్తుంది. 'లక్ష్మి' అనుకుంటారు. మామ దగ్గర ధనం తప్పం అల్లుడి దగ్గర పేదరిక్కం, పంతం పట్టి పుర్వణ పడతాయి.

రాధ బావ ఆనంద్ కాబోయే భార్య తమని విదేశాలకు ప్రదర్శనలు నిమిత్తం పిల్లే! ప్రఖ్యాత పర్తకి కావుపవేణ మాదా వాళ్ళతో సంగీత దర్శకుడై విదేశాలు వెళ్ళాడు. ఇలోగా రాధ ఆశ్రమంలోకి తక్కువకులంవారి గావకపేరిట ఆంటీమీద తండ్రిని పించిన భవనంలోకి మారి పోతుంది కాని ఆమె కూతురు 'లక్ష్మి' తప్పిపోతుంది. విదేశాలనుండివచ్చిన వేణు త్రోవలోనే ప్రమాద కళాత్మ కుంటివాడై పోతాడు. 'రాధ కంపరకు చూసి నిస్తుపోయి 'ఆమెనుకల్పు కోకుండా ఆమెకోసుండా కూతుర్ను కల్పుకని ఆమెకు తన ప్రతిభను మారిపోసి—తల్లికి తామన్న గాన సరస్వతి బిరుదానికి కుమార్తెకి పోటీ పెట్టి అందులో 'నెగ్గి—అంతలో కుంటితనం కూడా పోగొట్టుకుని, అపారా ఆ తొంగిపోగానుభాతంగా కల్పుకుంటారు.

కథలో బకటి రెండు మెలికలన్నిటా వరకూ వంచి మలుపులున్నాయి. 19 రీళ్ల సుదీర్ఘ కాలం నడిచే యీ చిత్రంలో కన్నివేశాల దర్శకుడు సాధ్యమైనంత ఉత్కంఠ ఉండేలా మలచుకున్న ద్వితీయార్థం కొంత తగ్గించి ఉంటే యింకా రక్తి గట్టి దనిపిస్తుంది. పాటలు పది వీనుల విందుగా ఉన్నాయి. వాటి రచన మాత్రం రచయితల పేర్లకు తగినంత 'పదగా లేదు. నేను పుట్టిన 'మట్టి యిదీ అన్న పాట పాపులర్ అవుతుంది. కాని 'మట్టి కన్న 'గడ్డ లుంది దేనిమీది అవడంలో దోషమేమిటో ?—పాత్రకు చాలినంత ప్రత్యేకత లేక పోయినా, కథానాయిక తండ్రి కర్లలో కొండలరావుగా ఎన్. వి. రంగారావు మరుపురాని రీతి నటించాడు. మేనరా కొంత సహజమైన వేష రచనకుఅంగీకరించినన్.టి.రామారావు, కొంత దూరం ఒయ్యారంగా, ఆ తర్వాత గంభీరంగా నటించబడిన 'రాధ గా జమున ప్రేక్షకులకు తృప్తికరమైన నటన పండించారు. బాగుంది. ఏమ్మార్. రాధ ఒకపాటలో మంచ బడిన ఆనందేగా 'సాగభూషణం 'అతి లావ్వని విధంగా ప్రేక్షకులకు అసహ్యాన్ని పంచి పెడతాడు: కోరం డాన్సం కోసం ఎల్. విజయలక్ష్మి పేర్కొనారి. కథ తెలిసిన కనీసం 14 సం.లు నడవాల్సి ఉంటుంది. ఈ పద్నాలుగేళ్లు పర్తకి నలిని ఆనంద్‌కు కాబోయే భార్యగా ఉండి చివరికి ఆనంద్‌కు ప్రేక్షకుల సమక్షంలో చేపడుతుంది. ఇది నిజంగా ఏ 'ప్రేమ కలుసా' రికార్డు !—

కథ స్క్రీన్ ప్లే పాంతంగా రాసుకున్న దర్శకుడు గిడుతూరి సూర్యం. చిత్రాన్ని

జ మున

ప్రమాణాల మీదనే తీయాలనే ప్రయత్నతి అడ గడుగునా చేసినా 'ఫార్ములా సమాప్తం చివరి క్లయిమాక్సు సీనులో 'సంటి పుత్ర పదిలివేయకుండా అపసరించడం గమనార్హం! గడుస్తనం !'

లైబ్రరీ షాట్స్‌ను వాడుతున్నప్పుడూ మాత్రం యింకొంచెం గడుస్తనం చూపితే బాగుండేది. పోతే స్త్రీ జనాన్ని ఆకర్షించ గల మలుపుల్ను హాస్య అంశాలు ఉన్న కథాంశాలు గల యీ 'సంగీతలక్ష్మి చివ లక్ష్మి పరించితే ఆ 'క్రెడిట్ మొత్తం యూనిట్‌కు సూర్యకాంతం, రమణారెడ్డి, రాజబాబుల సహా పత్రిస్తుంది.

—పి కృష్ణానంద్

"భూలోకంలో యమలోకం"లో కాంతారావు, రాజశ్రీ

శ్రీకాంత్ ప్రొడక్షన్స్

శ్రీకాంత్ ప్రొడక్షన్స్‌వారు తమిళంలో విజయవంతంగా సాగిన 'నిత్తి' చిత్రాన్ని తెలుగులో శ్రీ టి.సి. సుబ్బారావు దర్శకత్వాన పునర్నిర్మిస్తున్నారు. దేవిక, విజయనిర్మల, శోభన్ బాబు, రేలంగి, అల్లు రామలింగయ్య, మాస్టర్ ఆదినారాయణమొదలయినవారు నటిస్తున్నారు. సంభాషణలు : పిసిసెట్టి, గీతాలు : ఆరుద్ర, సంగీతం : టి.పి. రాజు, కళ : అన్నామలై, కెమెరా : ఎల్లప్ప (జెమినీ), నిర్మాత : సొంపల్లి పట్టాభి.

రతీమన్మథ

ఇందిరా ఫిల్మ్స్‌వారి 'రతిమన్మథ' చిత్రం నిర్మిస్తున్నారు. కృష్ణకుమారి, కాంతారావు, ఎన్.వి. రంగారావు, రమురామధ్యు, శారద, ఆదోనిలక్ష్మి మున్నగువారు నటిస్తున్నారు. సంగీతం : మంటపాల, నృత్యాలు, కె.ఎన్. రెడ్డి, కెమెరా : దొర, దర్శకత్వం : ఏ. నాగయ్యనాయుడు.

శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న

శ్రీ అండ్ మురళి ఆర్ట్స్‌వారి కొత్త చిత్రానికి "శ్రీ, శ్రీ, శ్రీ మర్యాదరామన్న" అని నామకరణం చేశారు. సదానాభం, జి. వి. రామచంద్రరావు, పరిమళరాణి ఈ చిత్రంలో ప్రధాన పాత్రలను నిర్వహిస్తారు. కె. సోమాంబరరావు దర్శకత్వంలో ఈ చిత్రం ప్రసాద్ స్టుడియోస్‌లో చిత్రీకరించబడుతోంది. మూర్తి మాటలను వ్రాశారు. కోదండపాణి సంగీతాన్ని సమకూరుస్తారు.

అవీ ఇవీ అన్నీ

రాజశ్రీ ప్రేమాయణం

అమెరికన్ యువకుని పెళ్ళాడి అక్కడే ఉండిపోదామని ఆకాంక్ష.

పిల్లలాటలాగాలా ఈ కుర్ర ప్రేమలోపడడం సంగతిపాటకులకు తెలిసిందే. పోతే కాంతారావు కూతురు రాజశ్రీకూడా అమెరికా వెళ్ళి ప్రేమలోపడిపోయింది. గ్రీకోకిలన్‌కూడా అనే అమెరికన్ యువకుడి హృదయమిచ్చి పంపుతున్న రాజశ్రీ రెండేళ్లదాకా వివాహం పూను ఎత్తవద్దని కూడా చెప్పేసింది తండ్రి. సరేనేదాదే ఈ 'ఎంగేజిమెంట్'కు నాంది పడ్డది. "ఎవరుండ్ బి కంట్రీ" అనే హిందీ చిత్రానికి రాజకపూర్ ప్రక్కన నాయికగా నటిస్తూ ఉన్న రాజశ్రీ అమెరికా వెళ్లినప్పుడే ఈ 'ప్రేమ' గాలి సంకటించింది. ఆగస్టు 14వ తారీఖునాడు రాజశ్రీ లాస్ ఏంజలీస్‌కు విమానమెక్కబోతున్నది. అక్కడ తాంతరంగా "పరిణయోత్సవం" ప్రకటించ బడుతుంది. ఆ తర్వాత రెండు సంవత్సరాలకు వివాహమవుతుంది! పెళ్ళైనాక రాజశ్రీ ఇక భారత్ రాదట. అమెరికాలోనే 'పిల్లల్ని పెడుతూ కూటా ఉండిపోతుందట!



'నగాయిా' చిత్రంలో "రాజశ్రీ"

ట్రాన్ సిస్టర్ లు ఘరానాదొంగ యెవరంటా ?

'రాజా కూతురికి మంచిదాత' అని ఒక సామెత వున్నది. ఆ సామెత కథ యేమిటో అంటే అనగనగా వో రాజుమార్కెట్ కోటీ వుండేది. జోలి పట్టుకుని ముష్టెత్తుకుతిన్నకుటుంబం వెళ్లిపోతూండేది. రాజుగారికి తలు తీపినట్టయింది. కూతుర్ని గదిలో పెట్టి తలుపుకు తాళాలు వేయించేశాడు. ఇక ముష్టి ఎత్తదు, తన కూతురు అనుకున్నాడు. కాని ఆ గదిలోనేవున్న గూట్లు కిటికీలు తెరచి, అందులో సన్నేసి బియ్యంపి ఆ సం'అమ్మా! దివ్యం' అంటూ జోలిపట్టి 'ఉత్పత్తి' ముష్టిఎత్తటం ఆడుకుంటున్నది! అదీ కథ. మీనా కుమారికో చెల్లిబుంది. అమాయ్య. యీ మధు అనే ఆమె చెల్లిని వహమూడ్‌ను పెట్టాడింది. ఇట్టుడు తుమేను పోలీసుల అరెస్టు చేశారు. మధు వయస్సు తెరి సం.లు. కొన్నాళ్ల క్రితం తలనచిత్రాల్లో నటించిబది కూడా మీనాకుమారి మీనాకుమారి మీనాకుమారి వెంటనే మధుకు ఒక గది వున్నది. ఆ గదిలో స్ట్రాబెర్రీస్, రేకితాలు, 'చేరికార్డర్‌లు వో యిష్టాంలో వున్నాయి. తాలు వెండిపెట్టెలూ వున్నాయి. తాలు వెండిపెట్టెలూ వున్నాయి.

మీనాకుమారి తీసుకున్న

'బైజూబావరా'తో అవార్డులన్నీ అందుకుని వాటినుంచి అగ్రశ్రేణికారుగా ప్రకాశిస్తున్న మీనా కుమారి, అమెరికాలో కూడా తెలుగు తారల, అమెరికాలో కూడా తెలుగు తారల తెలుగువారు 'కాకా' పట్టి అమ్మాయిగారి సంతకాలు సంపాదించుకుంటూ 30 వ తారీఖున తాలా బయ్యు చేసింది. మీనా చాలా సీరియస్ అయినదేనని కొంతమంది అన్నారు. మరుగున తాక్టర్‌లు ఆమెకు తిక్కు చేస్తున్నారు.

జయసుధతో కొత్త చిత్రం

పద్మనాభ వల్లి జయసుధతో బయలుదేరిన వారి కొత్త అమెరికా చిత్రంలో అమితాబ్ బచ్చన్ తో కలసి నటించింది. అమితాబ్ బచ్చన్ తలు కలసి నటించిన 'అమితో' ప్రస్తుతం తమిళనాడులో ప్రదర్శించబడుతోంది.

సుంటి చిత్రాలు నిలిపివేయాలా యీరోలు పెట్టుకుని పాడిపనులు మాత్రం వో పిల్లా చేశారు.

ఒక కారులో కళ్ళా గా వెళ్ళారు. వో బంగారి చక్కగా ప్రకాశం అ యింటి కారం తీసుకుని లోపలికి వెళ్లి కాసుకున్న కాకులూ తీసుకుని వచ్చాగా కాజూబూత్యానికి మళ్లీ అ తలుపు తాళాలు వేశారు. కారులో కాజ్యమిచ్చినట్టుగా యీ మరవాదొంగగారి పని. అలా మూడు మాసాల్లో ఎలాం క్షణం వచ్చిన కారులో రాకుండా వెళ్లకుండా వెళ్లకుండా మూడ్ కేట్‌ల సహాయంతో యిండ్ల తలుపులు తెరచి ట్రాన్సిస్టర్‌లు, టేప్‌రికార్డర్‌లు ఎత్తుకు పోతున్నదని పోలీసులు కథనం.

కారు రెండర్‌లను నొటపోతుంటుంటూ పోయిన పోలీసులు వో కారు వెంటబడి అ కారు యజమాని వో దళ్ళకుడు కిలోర్‌కుంద్రలాల్ అని తెలిసింది. అతని యిల్లు పోతా చేశారు. పోలీసుల్లు కొన్ని దొరికాయి! మీనా కుమారి చెల్లెలని తేల్చాయింది గదిలో మరికొన్ని పోలీసుల్లు దొరికాయి. మధు అతన్ను అయింది.

జూలై 31వ న విడుదల అవుతుంది.

'భక్తిభోతం'లో పద్మశ్రీ

కెమెరా: ఎన్.ఎస్. లాల్, దర్శకత్వం యస్.డి. లాల్, నిర్మాత : పింజల సుబ్బారావు.

ప్రేమలో ప్రమాదం

పిటాడల్ స్టూడియోస్‌వారి "ప్రేమలో ప్రమాదం" చిత్రం ఇటలీలకు పదకొండు రీళ్లు పూర్తయింది. కృష్ణకుమారి, రామకృష్ణ, చలం, రాజబాబు, రావికొండలరావు, వాణిశ్రీ, రాధాకుమారి నటిస్తున్నారు. మాటలు పాటలు : ముద్దుకృష్ణ, సంగీతం : టి.జి.కె. వేలు, కెమెరా : బాబూ, దర్శకత్వం : జావేద్ తలియత్ జాఫియర్.

ఆమె ఎవరు ?

హరిహరన్ ఫిల్మ్స్‌వారు నిర్మిస్తున్న "ఆమె ఎవరు ? చిత్రములో జగ్గయ్య, నాగభూషణం, రాజబాబు, జయలలిత, వాణిశ్రీ ముఖ్య భూమికలు పోషించారు. సంభాషణలు:

ఏదేశీ చిత్రవార్తలు

'గాలియా' చిత్రంలో నటించిన పర్తమూడ ఫ్రెంచినటిమిరెల్లడార్క్, 'లాబ్లాండే డిపెక్ అనే చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని వికోలస్ గెనార్ డైరెక్టు చేస్తున్నారు. సెప్టెంబర్‌లో హాంగ్‌కాంగ్‌లో అవుటడోర్ షూటింగ్ ప్రారంభమవుతుంది.

"వివా మరియా" చిత్రంలో జాన్ మొరియా, బ్రిగెట్‌బార్డట్‌లతో కలసి నటించిన క్లాడియోబ్రూన్ ఈ చిత్రంలో నాయకుని పాత్రను ధరిస్తాడు.

* * *

జన్‌బ్రూన్ వ్రాసిన నవల ఆధారంగా బెర్నార్డ్‌టవుట్‌బ్లాంక్ మైకెల్" సింగ్ ఆర్స్ ఫర్ సింగపూర్" (సింగపూర్‌లో అయిదుగురు వ్యక్తులు) అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్నాకెరీనా గాని, టీహామర్స్‌జాంగ్ గాని ఈ చిత్రంలో నాయిక పాత్రను ధరిస్తారు.

* * *

ఫ్రెంచి నాటకరచయిత్రి మార్గరెట్ డ్యూరాస్ అని సాంత నాటకం ఆధారంగా 'ఆ మ్యూజిక్" అనే చిత్రాన్ని డైరెక్టు చేస్తోంది.

డ్యూరాస్ వ్రాసిన 'సైలర్ ప్రమ్ జిబ్రాల్టర్' కథను టానిరిచర్డ్‌సన్ దర్శకత్వంలో చిత్రంగా నిర్మించారు.

* * *

హాస్పిటల్ ఫిల్మ్సు కొత్త చిత్రం రిట్సుంటి పిక్చర్ అవర్ (25 వ గంట) లో 20 మంది నటీ నటులు ఉంటారు. ఆంటోనిక్విన్, వాల్టాలిసీ నటులు నటించే ఈ చిత్రాన్ని హంగరీ, యుగోస్లావియా, జర్మనీ, ఫ్రాన్స్‌లలో చిత్రీకరిస్తారు.

దైవశాసనంలో సరోజాదేవి దేవిక

సందనార్ పై

ఆలన చిత్రం

మహాకవుని భక్తి శ్రద్ధలతో పూజించి తరించిన హరిజనుడు సందనార్ జీవితగాథను కన్యామూవీస్‌వారు "శివరాత్రిదర్శన్" అనే పేరుతో అనువదించిన చలన చిత్రంగా నిర్మిస్తున్నారు.

సందనార్ పాత్రకు నిర్మాత గోవింద రాజన్ పిళ్ళై పాత్రకు [illegible] ఎన్.టి. రామారావు, శివ టి. టి. బాలయ్య [illegible] ఎన్.టి. రామారావు, [illegible] ధరిస్తున్నారు. [illegible] పి. ఎస్.రావు.

సుప్రసిద్ధమైన ప్లేయర్స్ వారి నాణ్యతకోసం తీసుకోండి

ప్లేయర్స్ ప్లేన్



తలనొప్పి

పంటినొప్పి

ఒళ్ళునొప్పి

జలుబొప్పి

తప్పకుండా

సారిడన్ 'రోష్'

వాడండి

నొప్పిని, పోగొట్టును, స్వేదదేహమును, నడత్సాహమును కలిగించును

పొట్టికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ వాడ్కులమండి, త్వరితముగా, చిరకాలముగా, నిశ్చయముగా ఉపశమనం కలిగిస్తుంది. తలనొప్పి, పంటినొప్పి, ఒళ్ళునొప్పులు, మామూలు అనస్వస్థతలు మొదలైనవాటి వివరణకు సిల్లమ్మగూ సారిడన్ వాడండి. పెద్దవారికి ఒక బిళ్ళ పిల్లలకు ½ నుంచి ¼ బిళ్ళవరకు వెయ్యవచ్చును.

ఒకే ఒక సారిడన్ బిళ్ళ బాలును 'రోష్' తయారు

ఏకైక తయారీదారులు: వాట్సన్ లిమిటెడ్

పశ్చిమ గోదావరి జిల్లా కో ఆపరేటివ్
మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
నెం. W. G. 212. ఏలూరు.

ఈ క్రింది ప్రమాణములలో గల ఇనుము మరియు ఉక్కు సామగ్రి రెడీస్టాకునుండి అమ్మకమునకు సిద్ధముగనున్నది

1. ఎం.ఎస్. స్క్వేర్స్ 2"x2"x18'
2. బి. పి. ప్లేట్సు 14G

మంచి : FEDERATION. } (సం.)వ ముత్యాలనాయుడుB.A.
ఫోన్సు : 138 & 538 } డిప్యూటీ రిజిస్ట్రార్/ జనరల్ మేనేజరు.

దక్షిణ రైల్వే

షెడ్యూల్ నెం. 21 డౌన్/22 అప్ ఏర్పాటుచేయబడిన/పరిచయ ఎక్స్ ప్రెస్సులు జూలై 20 జూలై, 1966 బుధవారము నుండి ఈ క్రింద తెలుపబడిన విధముగా మార్పు చేయబడిన వేళలయందు ప్రయాణము చేయును.

నెం. 21 డౌన్ నెం. 22 అప్

గం. ని.				గం. ని.
20—00	రాక :	మద్రాస సెంట్రల్	రాక :	11—00
03—20	రాక :	విజయవాడ	పోక :	02—35
03—35	పోక :		రాక :	02—20
11—10	రాక :	న్యూఢిల్లీ	పోక :	19—15

దీని ఫలితముగా, షెడ్యూల్స్ వేళలో యెట్టి మార్పులు లేకుండా నెం. 37, మరియు 46 ఎక్స్ ప్రెస్ రైళ్ల యొక్క మరియు నెం. 429,71,72,76 మరియు పాసింజర్ రైళ్ల యొక్క వేళలు కొన్ని మధ్య సెక్షన్‌లో కొద్దిగా మార్పు చేయబడినవి. పూర్తి వేళల వివరములకు స్టేషన్ మాస్టర్లను సంప్రదించగోరడమైనది.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

కింగ్ పిన్ యూనిట్స్, స్ప్రాకిల్ పిన్స్, హబ్ బోల్టులు మొదలైనవి.
SRMT AUTO PARTS
అన్ని ట్రక్కులు, బస్సులకు అత్యుత్తమమైనవి.
ఉత్పాదకులు:
శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నం.42, పిఠాపురం-1

దేశ వ్యతిరేక శక్తులతో బక్షి షరీకు: కాశ్మీరు కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

శ్రీనగర్, జూలై 13— దేశవ్యతిరేక శక్తులతో కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ చేతులు, కలుపుతున్నారని కాశ్మీర్ కాంగ్రెసు అధ్యక్షుడు పయ్యద్ మీర్‌ఖాసిం నేడు ఆరోపించారు.

బక్షీ అనుకూల మహోన్నత యిటీలు జరిగినప్పుడు ఆ సభలో అనేక మంది స్థానికులైన ఫ్రంట్ కార్యకర్తలు పాల్గొనటం తమకు తెలుసునని నేడు ప్రభుత్వమైన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ఖాసిం పేర్కొన్నారు.

కాశ్మీరు యోధుల సంస్మరణ దినం సందర్భంగా ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు.

కాశ్మీరులో ఒక ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేయవున్నట్లు ప్రకటించటం ద్వారా బక్షీ రాష్ట్రానికి ఎట్టి సేవచేయటం లేదని, తాము చెప్పుకొన్నట్లు ఆయన జాతీయతకు అనుకూలం సంఘటితం చేయటంలేదని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు పేర్కొన్నారు.

ఢిల్లీలో వుండగా తాము కాంగ్రెసు వారిని బక్షీ చెప్పుకొంటారు. కాశ్మీరుకు రాగానే నేషనల్ కాన్ఫరెన్సు వారుకుడిగా తలామణి అవుతారు.

ఇటువంటి ఎత్తుగడలతో ఆయన ప్రజలను మభ్యపెడుతు చేయదలచారు అని శ్రీ ఖాసిం విమర్శించారు. ఇప్పటికీ ఆయనవక్షులు ప్రజలకు పూర్తిగా తెలిసిపోయింది. అందుకనే ఆయనకు ప్రజల మద్దతులేదు.

ప్రజల వ్యవహారాలలో జోక్యం కలిగించు కొని ఆర్థిక పురోగతికి ఆటంకం వచ్చేవారిపై కటిన చర్యలు తీసుకొనటం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంలో పల్నాటు చర్యలలో పాల్గొనే వారిని అణచివేయటానికి జారీచేయబడిన ఆర్డినెన్సును పేర్కొన్నారు.

కాశ్మీరులో కాంగ్రెసు సంస్థను విస్తరించవలయాలనీ బక్షీ ఆయన అనుచరులు యిది వరకే చర్చలుజరిపారు. బ్యూరో నేషనల్ కాన్ఫరెన్సు పార్టీని పునరుద్ధరించటం సబబుకాదు. బక్షీ గుముక ఏదేనా ప్రతిపక్షంలో చేరదల్చుకొంటే నేషనల్ కాన్ఫరెన్సును పునరుద్ధరించటంగాక మరోపక్షంలో చేరి పుండ వచ్చునని శ్రీ ఖాసిం వివరించారు.

దేశవ్యతిరేక చర్యలను బక్షీ కొనసాగించ దల్చుకొంటే దానికి ప్రభుత్వం అనుమతించ దన్నారు.

కొలా కాలం తరువాత బక్షీగులాం మహమ్మద్ అసలు స్వరూపం ఏమిటో ప్రజలకు తెలిసింది. ఆయనపై నియమించబడిన విచారణ సంఘపు నివేదిక అందిన తరువాత ఆయన స్వరూపం బయటపడుతుంది అని ఆయన చెప్పారు.

యోధుల అడుగు జాడలలో నడవ వలసిందని శ్రీ ఖాసిం ప్రజలను వుద్బోధించారు.

నేడు యోధుల స్మృతి చిహ్నమైన మజార్ —ఎ— షోధాకు అసంఖ్యాకంగా కాంగ్రెసు కార్యకర్తలు పూలేగింపుగా వెళ్ళి పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

13 వవారం
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు
విజయబాముండేశ్వరి పిక్చర్స్ వారి
నవరాత్రి
నిర్మాత పి.వి.సుబ్బారావు దర్శకుడు టి.రామారావు
నవయుగ

ఆంధ్రయూనివర్సిటీ:

బి.ఎ., బి.కాం (స్పెషల్) ఎం. . డిగ్రీ పరీక్ష ఫలితాలు

వాల్తేరు, జూలై 14 : 1966 ఏప్రిల్‌లో జరిగిన బి.ఏ., బి.ఎస్.సి., బి.కాం, స్పెషల్ డిగ్రీ, ఎం.ఏ. డిగ్రీ పరీక్షలలో ఈ దిగువ రిజిస్టర్ నెంబర్లగల అభ్యర్థులు కృతార్థులైనట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు.

బి ఎ.స్పెషల్ (3వ సంవత్సరం) పైనల్

ప్రథమశ్రేణి : లేరు.

ద్వితీయశ్రేణి : 176 మాత్రమే.

తృతీయశ్రేణి : 177, 78 79 80. 175 నెంబరు అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటింపబడును.

మొదటి సంవత్సరం ఆఖరున— ఇంగ్లీషులో కృతార్థులయినవారు : 164 మాత్రమే.

బి ఎస్ సి. (స్పెషల్)

మొదటి సంవత్సరం ఆఖరున

ఇంగ్లీషులో కృతార్థులు:1 4 8 12 14.

అర్థవర్షంలో కృతార్థులు : 5 మాత్రమే.

రెండవ సంవత్సరం ఆఖరున— ఇంగ్లీషులో కృతార్థులు : లేరు.

బి. కాం స్పెషల్

రెండవ సంవత్సరం ఆఖరున— ఇంగ్లీషులో కృతార్థులు : 183 మాత్రమే.

ఎం. ఎ. డిగ్రీ (ప్రీవియస్)

ప్రాంతి V ఇంగ్లీష్ లాంగ్వేజి, లిటరేచర్ : 1232 33 34 35 38 39 40 41 42 43 44 48 49 50 52 53 54 55 56 57 58 59 60 62 63 66 69 70 72 73 75 77 84 85 87 90 92 94 95 300 01 02 06 09 13 14 19 21 23 24 27 28 29 30.

ఈ దిగువ నెంబర్లగల అభ్యర్థులు పరీక్షలు తరువాత ప్రకటించబడును : 1227 28 30 31 36 37 45 46 47 51 65 67 316.

సోషియాలజీ (ప్రీవియస్)

1409 11 13 14 15 18 1691.

ఎం ఎ. డిగ్రీ

సోషియాలజీ ఫైనల్

ప్రథమశ్రేణి : లేరు.

ద్వితీయశ్రేణి: 1688 89 90 92 93.

ఈ దిగువ నెంబర్లగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును : 1410 16 17 1687.

సోషల్ వర్క్స్ (ప్రీవియస్)

పూర్తి పరీక్ష : 1375 79 80 81 81ఎ 82 83 84 86 88 89 91 92 93.

గ్రూప్ 1లో కృతార్థులైనవారు : 1394 మాత్రమే.

గ్రూపు ii లో కృతార్థులైనవారు : 1378 94 95 96 97 98 99 1400 02 03 04 05 06 07 08.

ఫీల్డ్‌వర్క్‌లో కృతార్థులైనవారు : 1378 మాత్రమే.

ఈ దిగువ నెంబర్లగల అభ్యర్థులు ఫలితాలు తర్వాత ప్రకటింపబడును : 1376 85 87 90 96 1401.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితం నిలిపివేయబడింది. 1377.

ఫైనల్ పూర్తి పరీక్ష

ప్రథమశ్రేణి : లేరు.

ద్వితీయశ్రేణి : 1665 67 68 72 74 76 77 78.

గ్రూప్ iii లో కృతార్థులు : 1679 మాత్రమే.

ప్రాజెక్ట్ రిపోర్ట్ మౌఖికలో కృతార్థులైనవారు : 1675 80.

ఫీల్డ్‌వర్క్‌లో కృతార్థులైనవారు :1675 మాత్రమే.

ఈ దిగువ నెంబర్లగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును: 1666 69 70 71 73 76 82.

కావలెను

ఎ. బి. యం. పైనమ్కాలు, కావలి, నెల్లూరు జిల్లా యందు వెంటనే చేరుటకు ఒక జూనియర్ తెలుగు పండితుడు కావలెను: ఆర్.కృపారావు, హెడ్మాస్టరు & కరస్పాండెంట్.

Account Test Andhra Pradesh) for: Executive officers, Subordinate officers, Parts I, II, W.D. Headmasters, Deputy Inspectors Test, Zilla Parishad Account Test, Special tuition offered. Prospectus free. Apply to: Account Test Institute; Egmore; Madras 8

పింటు లంటు - కింటు
పింటు కారతవే చినాలి!
తింటు గారెలే తినాలి!
కింటు
శ్రీ గిరిజా గైడ్
కాం!
శ్రీ గిరిజా గైడ్స్
3, 4, 5 తరగతులకు క్రీస్తు పైనవి. ప్రతి తరగతి గైడులందు అన్ని సబ్జెక్టులు ఉంటాయి.

అశేషప్రజానీకమును విశేషంగా ఆకర్షిస్తున్న చిత్రం!
2 వ వారం
భానుఫిలిమ్స్ సమర్పించు
సిటాడెల్స్ వారి
దొంగలకు దొంగ
దొంగ
సంగీతం... ఇబ్రహీం..

సాగర్ టాకీస్ ....హైదరాబాదు
దసపల్ల చిత్రాలయ.. విశాఖపట్నము
న్యూ పూర్ణా థియేటర్.. విజయనగరము
శ్రీరామా టాకీస్ .....విజయవాడ
పద్మనాభ పిక్చర్ ప్యాలెస్...కాకినాడ
శ్రీకృష్ణా పిక్చర్ ప్యాలెస్..రాజమండ్రి
మారుతి టాకీస్ .....భీమవరం
దుర్గా మహాల్ .....మచిలీపట్నం
NAVRANG

రచయిత నిర్మాత దర్శకుడు పూర్ణా అధినేత

శ్రీదేవి పొడక్షన్స్ వారి
పరమానందయ్య శిష్యులకథ
రచన: సదాశివబ్రహ్మం. దర్శకత్వం: సి.పుల్లయ్య. సంగీతం: ఘంటసాల. నిర్మాత: తోట సుబ్బారావు
ఛాయాగ్రహణం: సి.నాగేశ్వరరావు కళ: వాలి. నృత్యం: వెంపటి మేకప్: పీతాంబరం, సురేష్, రమేష్ కూర్పు: బి.గోపాలరావు
దుస్తులు: టి.నారాయణమూర్తి, స్టిల్స్: డి.రాధాకృష్ణమూర్తి అసోసియేట్ డైరెక్టర్: B.L.N.ఆచార్య, నిర్వాహణ నిర్వహణ చిట్టూరి గాంధి

లీలామహాల్.... అమలాపురం.
షా మహాల్ ..... ఏలూరు
శేష్ మహాల్.....గుంటూరు
వినాయక సినిమా.. నెల్లూరు.
సాయిబాబా టాకీస్.... కర్నూలు
మినర్వా పిక్చర్ హౌస్..బెజవాడ
అలంకార్ టాకీస్. తెనాలి
పూర్ణా రివిజ్

Printed and Publishe for Nageswa a Rac Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nag r, Vijayawada-3. Editor S. Sambhu Prasad, Phone: Vijayawada [illegible]